## గ్రామాల భద్రతకు సిసి కెమెరాలే రక్షణ కవచం : ఏసిపి

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** గ్రామాల భద్రతకు సీసీ కెమెరాలే రక్షణ కవచాలు అని ఏసిపి సౌదారపు సదానందం అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు వార్డు సభ్యులు, ఎస్సై లక్ష్మారెడ్డితో కలిసి ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ప్రధాన కూడళ్లు, వీధులు, ప్రజా ప్రదేశాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను అరికట్టడంతో పాటు గ్రామ భద్రత మరింత బలోపేతం అవుతుందన్నారు. గ్రామాల్లో కొత్తగా విగ్రహ ప్రతిష్ఠలు చేపట్టాలనుకుంటే సంబంధిత శాఖల నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. నిబంధనలు పాటించకపోతే అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఉంటుందని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సై లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పోలీసులు ప్రజల మధ్య సత్సంబంధాలు ఉండటం శాంతిభద్రతలకు కీలకమని అన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తున్నా లేదా ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రజల సహకారంతోనే నేరరహిత గ్రామాల నిర్మాణం సాధ్యమన్నారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## సదాశివపేట పట్టణాభివృద్ధికి సహకరించండి

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిఇన మున్సిపల్ చైర్మన్**

**సదాశివపేట, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):** సదాశివపేట పట్టణ అభివృద్ధికి సహకరించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రావీణ్యని టిజిఐఐసి చైర్మన్ తూర్పు నిర్మలాజగ్గారెడ్డి నేతృత్వంలో శుక్రవారం మధ్యాహ్నం 3:30 గంటలకు మర్యాదపూర్వకంగా మున్సిపల్ చైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిర్రు, కౌన్సిలర్లు పులిమామిడి మమతరాజు, లక్ష్మీ ప్రియ, శాజ్జీ భాయ్, వాజీద్,కుతేజ ఫాతిమ, గౌసియా బేగం, కొత్త గొల్ల లావణ్య, పాతదొడ్డి అనిత, గౌరీదేవి, శంకర్ గౌడ్,దుబాయ్ వాజీద్, పట్లూరి రోజా నాగరాజుగౌడ్, గోపిప్రియాంక, ఎరుకల నర్సింలు, బేగరి అరుణ్, ఆకుల నిఖిత కౌన్సిలర్లు కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి ధన్యవాదాలు తెలియజేశారు. సదాశివపేట పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆమెను కోరారు.గెలిచిన చైర్పర్సన్. కౌన్సిలర్స్ అందరికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అల్ ది బెస్ట్ చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాధ్యతలు స్వీకరించి సంతకం చేస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ లావణ్య

## కొలువుదీరిన కొత్త పాలకమండలి

**చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన గజవాడ లావణ్య**

**రామాయంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపల్ నూతన పాలకమండలి శుక్రవారం కొలువుదీరింది. మున్సిపల్ అధికారులు ముందుగా చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌తోపాటు పాలకమండలి సభ్యులను భాజాభజంత్రీలతో కార్యాలయంలోకి ఆహ్వానించారు. అక్కడ వేదపండితులు మంత్రోఛ్ఛారణలతో పూజలు జరిపించారు. ఈనెల 16వ తేదీన ప్రమాణం స్వీకారం చేసిన పాలకమండలి సభ్యులు ఈరోజు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు కార్యాలయ రిజిస్టర్‌లో సంతకం చేసి బాధ్యతలు చేపట్టారు. అనంతరం వైస్‌చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్‌తోపాటు 10 కౌన్సిలర్లు సంతకాలుచేసి బాధ్యతలను స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రఘువరన్ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### మున్సిపల్ చైర్‌పర్సన్ అంజమ్మ ప్రమాణ స్వీకారం

**సదాశివపేట, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):** సదాశివపేట పురపాలక సంఘ కార్యలయంలో నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్ మునిపల్లి అంజమ్మ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా టి.నిర్మలజగ్గారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ యూఐడీఎఫ్ పథకం కింద మంజూరైన రూ. 18.70 కోట్ల విలువైన 56 అభివృద్ధిపనులు కౌన్సిల్‌ముందు తెలియపరచడానికి అజెండాలో పొందుపరచాలని ఆదేశాలు జారీ చేశారు. రాబోయే రంజాన్‌పండుగ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న బిఆర్ఎస్ కౌన్సిలర్లు

**సదాశివపేట, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):** పట్టణంలో వివిధ వార్డుల లో బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన ఎనిమిది మంది కౌన్సిలర్లు కృష్ణ, నసీర్, నాగుల మానెమ్మ, కొత్తగొల్ల సోమశేఖర్, సాతాని శ్రీశైలం, ఎర్ర విశాల నాగరాజుగౌడ్, శబ్నం, అపర్ణ శివరాజ్ పాటిల్‌లను శుక్రవారం పురపాలక సంఘం సమావేశ మందిరంలో కమిషనర్ శివాజీ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేయించారు. కౌన్సిలర్‌గా ఎన్నికైన ధ్రువ పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఇంజనీర్ రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు ప్రారంభం



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఎం నగేష్

**మెదక్ టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలను నేడు మెదక్‌లోని అవుట్‌డోర్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోని 25 జిల్లాల నుంచి విచ్చేసిన 700 మంది క్రీడాకారులు క్రీడోత్సవాలలో పాల్గొనడం జరిగింది. జిల్లా యువజన, క్రీడల అధికారి మెదక్ జిల్లా రమేష్ గంగాల కార్యక్రమానికి సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ ఎం.నగేష్ క్రీడోత్సవాలను ప్రారంభించారు. అదనపు ఎస్పీ మహేందర్, డిఇఒ విజయ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి శోభన్ బాబు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు శ్రీనివాసరావు మాధవరెడ్డి, మధుసూదన్, శ్రీకాంత్, మధు, శ్యాంసుందర్, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ఆదర్శ ప్రాయుడు సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్

**ఎమ్మెల్యే సునీతారెడ్డి, మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**నర్సాపూర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్ అందరికి ఆదర్శ ప్రాయుడని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు.శుక్రవారం నర్సాపూర్‌లో సేవలాల్ మహరాజ్ 287 జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. దేశ ప్రజలకు సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడన్నారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలను కాపాడి వారి ఔన్నత్యానికి పునాదులు వేశారని ఆయన కొనియాడారు. ఎమ్మెల్యే సునీతరెడ్డి మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజని, ఆయన చూపించిన ఆధ్యాత్మిక మార్గంలో అందరూ నడవాలన్నారు. ర్యాలీలు అదనపు కలెక్టర్ నగేష్ నిర్వాహకులతో నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజరేయులుగౌడ్, నర్సాపూర్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ రాజుయాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేషం, గిరిజన నాయకులు సామ్యానాయక్, దన్‌సింగ్‌నాయక్, పెంట్యానాయక్, మాజీ సర్పంచ్ సామ్యానాయక్, రమేష్‌నాయక్, లాలూనాయక్, చెన్యానాయక్ గణేష్‌నాయక్, రవినాయక్, అధికారులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నగేశ్, నాయకులు తదితరులు

# విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**

**కొమురవెల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మరిముస్యాల గ్రామంల గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్నం, గుడ్డు, బెండకాయ కూర, సాంబారులను పరిశీలించి సాంబారు నాణ్యతగా లేదని పప్పు బదులుగా ఏదో ఒక పిండి కూరలో వేసి సాంబార్‌లా చేశారని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సాంబార్‌లో పప్పు ఉడకబెట్టి వేసి నాణ్యతగా చేయాలని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థులకు నాణ్యతతో రుచికరమైన వంట చేయాలన్నారు. విద్యార్థులకు భోజనం విషయంలో ఎలాంటి కొరతలేకుండా చూసుకోవాలన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అంతకుముందు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఆకుకూరలు వంటలో వినియోగించుకోవాలని పేర్కొన్నారు.



వెలికట్టలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హైమావతి

**మెనూ పాటించని వారిపై చర్యలు తప్పవు...**

**కొండపాక, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

కామన్ డైట్ మెనూ సరిగా పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కె.హైమావతి మధ్యాహ్న భోజన కార్మికులను హెచ్చరించారు. శుక్రవారం వెలికట్ట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా పాఠశాలలో వండిన అన్నం, పప్పు, అలుగడ్డ టామాటా కూరను పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు సాంబార్ ఎందుకు చెయలేదని మధ్యాహ్నభోజన కార్మికులను ఆమె ప్రశ్నిస్తు, రోజు మెనూ పాటిస్తున్నారా అంటూ అసహనం వ్యక్తం చేశారు.



జిల్లా కలెక్టర్‌ను కలిసిన సంగారెడ్డిమున్సిపల్ పాలకవర్గం సభ్యులు

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసిన సంగారెడ్డి నూతన మున్సిపల్ పాలకవర్గం

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**

ఇటీవల నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి మున్సిపల్ పాలకవర్గ సభ్యులు శుక్రవారం సంగారెడ్డి కలెక్టర్ పి.ప్రావీణ్యను సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన చైర్‌పర్సన్, వైస్ చైర్పర్సన్, కౌన్సిలర్లను ఆమె అభినందించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మల ఇచ్చిన మాటమేరకు సంగారెడ్డి మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు మేం కట్టుబడి ఉన్నామని పాలకవర్గం సభ్యులు కలెక్టర్‌కు వివరించారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల సూచనలమేరకు సంగారెడ్డి మున్సిపల్ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వారు కలెక్టరుకు వివరించారు. మెరుగైన పారిశుధ్యం, ఇంటింటికి స్వచమైన తాగునీరు, ప్రతి గల్లీలో సిసి రోడ్లు, ఇలా అన్ని సదుపాయాలు కల్పిస్తామని వారు వివరించారు. సంగారెడ్డి మున్సిపల్ పాలకవర్గంలో యువతీ యువకులు ఎక్కువగా ఉన్నారని, ఇది మున్సిపాలిటీకి చాలా ప్రయోజనం చేకూర్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించాలని పాలకవర్గానికి కలెక్టర్ సుచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ షఫీ హాఫీజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొంగుల రవి, కూన సంతోష్, కౌన్సిలర్లు శ్రీకాంత్, ప్రశాంత్ రెడ్డి, రవి నాయక్, గుర్రం రూన్సీ, మోతే శ్యామ్, వీణ తదితరులు పాల్గొన్నారు.



అటవీశాఖ అధికారులతో సమీక్షిస్తున్న హరీష్‌రావు

## పులి సంచారంపై ప్రజలను అప్రమత్తం చేయాలి

**చనిపోయిన దూడలకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలి**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలో పులి సంచారంతో ప్రజలు భయాందోళనలకు గురువుతున్నారని ప్రజలను అప్రమత్తం చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అటవీశాఖ అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జిల్లా అటవీశాఖ అధికారులతో సమీక్షా నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో వివిధ ప్రాంతాలలో 8 దూడలపై పులి దాడిలో చనిపోయాయని బాధితులకు రూ. 50 వేల చొప్పున నష్ట పరిహారం అందించాలన్నారు. 15 రోజుల క్రితమే పూణే నుంచి ప్రత్యేక రిస్క్యూటీమ్ ఏర్పాటు చేశారని ఆ రిస్క్యూ టీం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. పులి సంచారంపై అటవీశాఖ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని పొలాల వైపు బావుల వద్దకు వెళ్లే రైతులు,ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలన్నారు. వేసవికాలం దృష్ట్యా నాటిన మొక్కలు ఎండిపోకుండా ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. పర్యాటకులకు సౌలభ్యంగా అర్బన్ పార్క్ నిర్వహణ ఉండాలన్నారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు జిల్లాలో జనవరి 23న కామారెడ్డి నుంచి తొగుట,జగదేవాపూర్ 4 రోజులపాటు ధన్వంతరిలో ఉండి తిరిగిందని హరీష్‌రావుకు వివరించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో, జనగామ, హుస్నాబాద్ అరెపల్లి, చిన్నకోడూరు అల్లీపూర్, విఠలాపూర్ తిరుగుతూ ప్రస్తుతం మిడ్ మానేరు వైపు వెళ్లిందని వివరించారు. కార్యక్రమంలో అటవీశాఖ జిల్లా అధికారి పద్మజరాణి, ఎఫ్ఆర్ఒ విక్రమ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేత**

అనంతరం సిద్దిపేట యూనియన్ బ్యాంక్ ట్రైనింగ్ సెంటర్‌లో కాస్మోటలాజీ ట్రెనింగ్ సెంటర్, టైలరింగ్‌లో శిక్షణ పొందిన వారికి హరీష్‌రావు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు.అనంతరం సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని ఎన్సాన్‌పల్లిలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో అన్నింటా శుభం జరగాలన్నారు. పెద్దమ్మ తల్లి ఉత్సవాలకు తన వంతుగా రూ.50 వేల విరాళం అందించారు.



ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న కురుమ సంఘం నాయకులు

## వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

**కేతకి భ్రమరాంబ సహిత మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు**

**నర్సాపూర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంచంద్రపూర్ గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీకేతకి భ్రమరాంబ సహిత మల్లికార్జునస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభమయ్యాయి శ్రీకేతకి భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీకేతకి భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఆలయం ఎదురుగా అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో వేదమంత్రాల మధ్య ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా 21న శనివారం నాడు పాలు పట్టుట 22న ఆదివారం గంగకు పోవుట 23 న సోమవారం స్వామివారి కళ్యాణం అగ్ని గుండాలు బోనాలు 24 న మంగళవారం నాగవెల్లి పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు. ఆలయ కమిటీ సభ్యులు కోరారు.ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దండు శ్రీశైలం, కురుమ సంఘం అధ్యక్షులు చిగురు లక్ష్మయ్య, సారా మాణిక్యం, సారా మల్లేష్, సార తులసీదాస్, దండు బిక్షపతి, మల్లేశం, లక్ష్మీ ్మనారాయణ, రామ్‌చందం, గణేష్, కంకర అంజనేయులు, సార శ్రీహరి, చిగురు, దాస్, నాగమయ్య, రవి, వెంకటేశం, చిగురు సురేష్, మల్లేశం, నాగరాజు, సత్యనారాయణ ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవానికి రావాలని చైర్మన్‌కు ఆహ్వానం**

**నర్సాపూర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నచింతకుంట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ ఎల్లమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం ఈనెల 23, 24 తేదీలలో జరగనున్నందున ఈ వార్షికోత్సవానికి రావాలని కోరుతూ శుక్రవారం నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మాచునూరి లక్ష్మీ ్మ రాజు యాదవ్ కు పట్టణంలోని ఆమె నివాసంలో చిన్నచింతకుంట గ్రామానికి చెందిన గౌడ కులస్తులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయిరాం గౌడ్, మురళి గౌడ్, రవిగౌడ్, శేఖర్‌గౌడ్, అంజా గౌడ్, శ్రీనివాస్ గౌడ్, లింగం గౌడ్ ,బిక్షపతి గౌడ్ తదితరులున్నారు

## భూ తగాదాల్లో వ్యక్తి హత్య

**దుబ్బాక, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ప్రాణం కన్నా భూమి మిన్న అంటూ రక్త సంబంధీకులు భూ తగాదాల్లో గొంతుకోసి చంపేసిన ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం చెల్లాపూర్ గ్రామంలో జరిగింది. వంగ బాల్‌రెడ్డి(50) గత ప్రభుత్వంలో రైతు సమన్వయ అధ్యక్షుడిగా పని చేశారు. ఈ మధ్యకాలంలో కాంగ్రెస్‌లో చేరాడు. బాల్‌రెడ్డి దయాదుల మధ్య కొంతకాలంగా భూ తగాదాలు ఉన్నాయి. వరుసకు వదిన అయినా రేణుకరెడ్డి భర్త కొన్ని రోజుల క్రితం చనిపోవడంతో హైదరాబాదులో స్థిరపడ్డారు. రేణుకరెడ్డికి సంబంధించిన బంధువులు భూమిని బాల్‌రెడ్డి తన చెల్లికి ఇప్పించాడు. మా బంధువుల భూమిలో నీవు ఇన్వాల్వ్ కావద్దు అంటూ పలుమార్లు చెప్పిన బాల్‌రెడ్డి ఎంతకు వినకపోవడంతో కొంత కాలంగా భూమి కోసం గొడవలు జరుగుతూనే ఉన్నాయి హైదరాబాదు నుంచి వచ్చిన రేణుకరెడ్డి, కుమారుడు సోనురెడ్డి మాట్లాడుకుందాం రా అంటూ తిరుమల్‌రెడ్డి వ్యవసాయ భూమివద్దకు పిలిపించాడు. బాల్‌రెడ్డిని గొంతు కోసి తల్లి, కొడుకు చంపినట్లు తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీంతో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆధారాలు సేకరించారు. ఈ సందర్భంగా ఏసీపీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ భూవివాదంలోనే బాల్‌రెడ్డిని చంపినట్లు ప్రాథమికంగా తెలుస్తుందన్నారు. పూర్తి వివరాలు దర్యాప్తులో తెలుస్తాయని, రేణుకని పోలీసుల అదుపులోకి తీసుకున్నామని, సోనురెడ్డి పరారీలో ఉన్నట్లు తెలిపారు. సోను రెడ్డి దొరికితే పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు.

## కుక్కకాటుకు గురైన చిన్నారి గౌతమి

**చౌటకూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** మండలపరిధిలోని శివంపేట లో ఇంటి వద్ద ఆడుకుంటున్న సొల్కంపల్లి నర్సింలు కుమార్తె గౌతమి (4)ని గురువారం సాయంత్రం కుక్క కరిసింది. పాఠశాల నుంచి వచ్చి ఇంటివద్ద ఆడుకుంటున్న తరుణంలో అటుగా వచ్చిన పిచ్చి కుక్క బాలికను కరిచేసింది. బాలిక తల, ముఖ భాగంపై కుక్క తీవ్రంగా కాటేసింది. ప్రమాదానికి గురైన బాలికలను సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## గంజాయి కేసులో ఇద్దరికి ఇరవై ఏళ్ల జైలు

**-రూ. 2 లక్షల జరిమానా**

**పుల్‌కల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** అక్రమంగా గంజాయిని రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు 20 ఏళ్ల జైలుశిక్షతో పాటు రూ. 2 లక్షల చొప్పున జరిమాన విధించిట్లు ఎక్సైజ్ సీఐ బి సాగర్‌రెడ్డి తెలిపారు.అందోల్ ఎక్సైజ్ సిఐ సాగర్‌రెడ్డి కథనం ప్రకారం... 2020 సెప్టెంబర్‌లో 850 కిలోల గంజాయిని జాదవ్ బన్సీలాల్, రాథోడ్ శంకర్ గంజాయిని అక్రమంగా రవాణా చేస్తుండగా మెదక్ ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ మెదక్ డివిజన్ అధికారులు హెచ్‌ఏ మోహన్‌కుమార్, ఏ రజిత, కెఎం విశ్వనాథ్, బి రాజు, సిబ్బంది పట్టుకుని వారిని అదుపులోకి తీసుకోగా ఎక్సైజ్ సిఐ సుబ్రహ్మణ్యం కేసు నమోదు చేశారన్నారు. సంగారెడ్డి జిల్లా కోర్టులో వాదనలు విన్న న్యాయవాది జయంతి ఇద్దరికి ఇరవై ఏళ్ల జైలుశిక్షతోపాటు ఇద్దరికి 2 లక్షల రూపాయల చొప్పున జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించినట్లు సిఐ సాగర్‌రెడ్డి వివరించారు.

### అల్లాదుర్గంలో అక్రమ బియ్యం పట్టివేత

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** బీహార్ నుండి అల్లాదుర్గం మండలానికి తరలిస్తున్న అక్రమ బియ్యం లారీనిను అల్లాదుర్గం పోలీసులు పట్టుకున్నారు. బీహార్ రాష్ట్రంలోని ప్రైవేటు వ్యక్తుల నుండి దొడ్డు రకం బియ్యం లారీల్లో రవాణా చేస్తూ అల్లాదుర్గం మండలంలోని శ్రీ సాయి బిన్నీ రైస్‌మిల్‌కు తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న బియ్యం సుమారు 42 టన్నులు, దీని విలువ 11 లక్షల 13 వేల 77 రూపాయల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. బియ్యం తరలింపుకు సంబంధించిన ధ్రువపత్రాలు సరిగ్గా లేనందున అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సివిల్ సప్లాయి అధికారులకు సమాచారం అందించి పూర్తి స్థాయి విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని ఎస్సై శంకర్ తెలిపారు.



రవాణాకు సంబంధించిన ధ్రువపత్రాలు పరిశీలిస్తున్న పోలీసులు.

# వాస్తవాలకు దగ్గరగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించాలి

*** ఆరు గ్యారెంటీలు అమలుచేస్తామన్న సోనియా, రాహుల్ రాసిచ్చిన బాండ్ పేపర్లు ఏమాయే ?**
*** 800 రోజులైనా ఒక్క హామీకి దిక్కులేదయే * మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

26 నుంచి జరిగే బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారెంటీల అమలకు నిధులు కేటాయించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని 37వ వార్డులో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ బడ్జెట్ లోనైనా వాస్తవాలకు దగ్గరగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించాలని సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కన్ డిమాండ్ చేశారు. 26న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో బీడీకార్మికులు, వృద్ధులు, వితంతువులు, ఎయిడ్స్ బాధితులు, గీత, చేనత కార్మికులకు తక్షణమే రూ.4 వేల పెన్షన్ ఇచ్చేలా నిధులు కేటాయించాలని డిసిఎం భట్టి విక్రమార్కను డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరుగ్యారెంటీలు అమలు చేస్తామని సోనియా, రాహుల్ రాసిచ్చిన బాండ్ పేపర్లు ఏమాయే.. 800 రోజులైనా ఒక్క హామీకి దిక్కు లేదని విమర్శించారు.మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని ఆశచూపి ఓట్లు దండుకొని ఒక్కరికైనా ఒక్క రూపాయి ఇవ్వలేదని వెంటనే బడ్జెట్‌లో మహిళలకు నిధులు కేటాయించాలన్నారు. ఎస్సీ డిక్లరేషన్ పేరిట దళితులకు 18 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని మోసం చేశారని తెలిపారు. కెసిఆర్ ఇచ్చిన ఫీజు రీయంబర్స్‌మెంట్‌కు ఎగనామం పెట్టి రాజీవ్ యువ వికాసం పేరుతో నాటకం ఆడి అంతా బూటకం చేశారని చెప్పారు. వరంగల్ రైతు డిక్లరేషన్, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ మోసం చేసిందే తప్ప ఒరగబెట్టిం దేమిలేదన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటివరకు అన్ని వర్గాలను మోసం చేస్తుందని మండిపడ్డారు. గత బడ్జెట్‌లో అసెంబ్లీలో గొప్పగా స్పీచులు దంచి..బల్లలు చరిచి చెప్పిన పథ కాలు ఏవీ అమలుకాలేదన్నారు.బడ్జెట్‌లో చెప్పిన మాట లకు కాంగ్రెస్ సర్కార్ విలువ నివ్వడం లేదన్నారు.



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న హరీష్‌రావు

**యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి...**

యాప్‌ను అందరూ సద్వినియోగం చేసుకొని జీవితంలో పైకి రావాలని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిద్దిపేట యువతీ యువకుల కోసం ఉచిత ఆన్‌లైన్ క్లాస్‘హరీష్ అన్న ఉద్యోగ యాప్’ను ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్ వెళ్లి వేలు ఖర్చు పెట్టే బదులు ఉచిత యాప్‌ను వినియోగించుకుంటే జీవితాలకు ఇదే గేమ్ చేంజర్ అవుతుందన్నారు. పట్టుదల ఉంటే పేదరికం అడ్డుకాదని టైలర్, ఆటో డ్రైవర్ల పిల్లలు డాక్టర్లై నిరూపించారని తెలిపారు. సెల్‌ఫోన్లు ఇతర వ్యసనాలకు బానిస కాకుండా కష్ట పడి చదివితే జీవితాంతం సుఖపడతారని చెప్పారు. ఆయా కార్యక్రమాలలో బిఆర్ఎస్ నాయకులు రాజనర్సు, మారెడ్డి రవీందర్‌రెడ్డి, గుండు భూపేష్, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, పూజల చిన్న, గూడాల శ్రీకాంత్‌గౌడ్,దరిపల్లి శ్రీను, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## బాగ్ అంబర్‌పేట్‌లో ఎన్‌పీఆర్‌డీ ఇండియా రెండవ మహాసభ



వాహనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**బాగ్ అంబర్‌పేట్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

బాగ్ అంబర్‌పేట్ డివిజన్ శ్రీనివాస్ నగర్ కమిటీ హాల్‌లో శుక్రవారం ఎన్‌పీఆర్‌డీ ఇండియా రెండవ మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, మాజీ కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి, దివ్యాంగుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యతో కలిసి పాల్గొని, దివ్యాంగులకు నాలుగు మోటార్ వాహనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ మహాసభలో ఎన్‌పీఆర్‌డీ అధ్యక్షులు తడెం బాబురావు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బిక్షపతి, బీఆర్‌ఎస్ బాగ్ అంబర్‌పేట్ అధ్యక్షులు సి. చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 1న రాజీవ్‌గాంధీనగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు



రాజీవ్‌గాంధీ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుని పోటీలో నామినేషన్‌ను ఎన్నికల అధికారికి అందజేస్తున్న శాంతి కుమార్

**యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**

ప్రతి రెండు సంవత్సరాల కొకసారి జరిగే బస్తీ ఎన్నికల్లో భాగంగా రహమత్‌నగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు మార్చి 1 ఆదివారం నిర్వహించనున్నారు. ఇందుకుగాను ఎన్నికల నామినేషన్లను నిర్వహించగా ప్రస్తుత అధ్యక్షులు శాంతికుమార్ తన నామినేషన్‌ను ఎన్నికల అధికారి సునీల్ జాదవ్‌కు అందజేశారు. ఎన్నికల నామిషేన్ ఉపసంహరణ 21వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు ఉంటుందని ప్రచారం ఈనెల 22వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. మార్చి 1వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో ఎన్నికలు నిర్వహించబడతాయని ప్రతి ఇంటికి 2 ఓట్ల చొప్పున ఓటు హక్కు వినియోగించుకోవచ్చని అదే రోజు ఎన్నికల ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు.

**ఖైరతాబాద్‌లో రానున్న బల్దియా ఎన్నికలకు నాయకుల సన్నద్ధం**

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):**

ఖైరతాబాద్‌లో రాబోయే బల్దియా ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పలు రాజకీయ నాయకులు ఇప్పటి నుంచే సన్నద్ధం అవుతున్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో కొన్ని ప్రాంతాల్లో సత్తా చాటిన నేపథ్యంలో, వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో అధిక స్థానాలు దక్కించుకోవాలని పార్టీలు వ్యూహరచనలో నిమగ్నమయ్యాయి. గతంలో ఆరు డివిజన్లు ఉండగా, ప్రస్తుతం డివిజన్ల సంఖ్య పెరిగిన నేపథ్యంలో వాటిని కైవసం చేసుకోవడంపై ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ తదితర పార్టీలు మల్లగుల్లాలు పడుతున్నాయి. ప్రతి పార్టీ తమ బలాబలాలను అంచనా వేసుకుంటూ స్థానిక స్థాయిలో బూత్ కమిటీల బలోపేతం, ఓటర్లను ఆకర్షించే కార్యక్రమాలపై దృష్టి సారిస్తోంది. ఓటర్ల సంఖ్య పెరిగిన నేపథ్యంలో ప్రజాభిప్రాయం ఎలా ఉండబోతోందనే దానిపై నేతలు విశ్లేషణలు చేస్తున్నారు. ప్రాంతాల వారీగా పార్టీ పరిస్థితిని గమనిస్తూ, తగిన వ్యూహాలతో ముందుకు సాగాలని భావిస్తున్నారు. ఇక ప్రజలు మాత్రం అభ్యర్థుల పనితీరు, స్థానిక సమస్యల పరిష్కారం, అభివృద్ధి అంశాలను పరిశీలిస్తూ తుది నిర్ణయం తీసుకునేందుకు వేచి చూస్తున్నారు.

## రబీంద్ర నికేతన్ పాఠశాలకు కొత్త హంగులు



రబీంద్ర నికేతన్ విద్యార్థులతో ముచ్చటిస్తున్న సుధారెడ్డి.

**జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా సుధారెడ్డి ఫౌండేషన్, ఎంఈఐఎల్ ఫౌండేషన్‌తో కలిసి ఇర్రుమ్ మంజిల్‌లోని రబీంద్ర నికేతన్ హై స్కూల్‌లో తరగతి గదుల మౌళిక సదుపాయాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ పాఠశాలను సుధారెడ్డి ఫౌండేషన్, ఎంఈఐఎల్ ఫౌండేషన్ నిర్మించాయి. ఇందులో భాగంగా 224 కొత్త బల్లలు, తరగతి గదులకు నిల్వ అల్మారాలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయురాలికి అవసరమైన ఫర్నీచర్‌ను అందించారు. ఈ సందర్భంగా సుధారెడ్డి శుక్రవారం పాఠశాలను సందర్శించారు. ఆమె మాట్లాడుతూ ఇంట్లో అనేక సవాళ్లు ఎదుర్కొనే పిల్లలకు సరైన మౌళిక సదుపాయాలు కల్పించడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందన్నారు. ప్రతి చిన్నారికి గౌరవప్రదమైన విద్యాభ్యాసం లభించాలని తాను నమ్ముతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వివిధ సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

## అద్భుతంగా సాగిన ఘంటసాల గానామృతం కార్యక్రమం



లోకం కృష్ణయ్యను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**

చంద్రతేజాలయ మ్యూజిక్ అకాడమీ సమర్పణలో, సృష్టి ఆర్ట్స్ ఆధ్వర్యంలో అమరగాయకుడు, గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఘంటసాల గానామృతమ్ము కార్యక్రమం శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లో నిర్వాహక సంస్థ అధినేత, ప్రముఖ నేపథ్య గాయకుడూ చంద్రతేజ ఆధ్వర్యంలో జరిగింది. అతిథులుగా ఆరాధన కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లోకం కృష్ణయ్య హాజరై సంగీత రంగంలో సేవలందిస్తున్న గాయనీ గాయకులను, లోకం కృష్ణయ్య ను సత్కరించారు. కార్యక్రమంలో వ్యాఖ్యాన బ్రహ్మ మోహన్ కుమార్ గాంధీ తన వ్యాఖ్యానంతో సభికులను ఆకట్టుకున్నారు. చంద్రతేజ స్వరసారథ్యంలో గాయని గాయకులు వడ్డాది గోపాల కృష్ణమూర్తి, డి.ఎ. మిత్ర, టి. బాలకామేశ్వర రావు, డి. సురేఖామూర్తి, డి. సీత, టి. లలితారావు లు తమ గాత్రంతో ఘంటసాలకి నివాళులర్పించారు. కార్యక్రమంలో సృష్టి ఆర్ట్స్ నిర్వాహకులు , కార్యదర్శి సునీలారాణి కొమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి విభజన రాజకీయ కుట్ర

**- రాంకీ సంస్థ ఆగడాలపై తెలుగుదేశం నాయకుల ధ్వజం**

**ముషీరాబాద్ ఫిబ్రవరి 20 ( ప్రభాతవార్త ) :**



ప్రసంగిస్తున్న సికింద్రాబాద్ టీడీపీ నేతలు మల్లెల కిషోర్, మాజీ పి బల్ రాజ్ గౌడ్ తదితరులు

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నేతలు నల్లెల్ల కిషోర్, పి. బాలరాజ్ గౌడ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. చెత్త సేకరణ అంశాన్ని సాకుగా చూపిస్తూ కార్మికుల జీవనోపాధిపై దెబ్బకొట్టే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు. జిహెచ్ఎంసి పరిధిలో చెత్త సేకరణ బాధ్యతలను నిర్వహిస్తున్న రాంకీ సంస్థ వైఖరి కార్మికులకు అన్యాయమని వారు విమర్శించారు. తరతరాలుగా చెత్త సేకరణ చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న స్వచ్ఛ ఆటో కార్మికుల ఆదాయ మార్గాలను మూసివేసేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. ఇంతకాలం ప్రజల నుంచి నేరుగా వసూలు చేసుకునే సేకరణ ఛార్జీలను ఆస్తి పన్నులో కలిపి వసూలు చేయాలని తీసుకున్న నిర్ణయం వేలాది మంది కార్మికుల పొట్ట గొట్టడమేనని అన్నారు. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే అనేక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. పది రోజుల క్రితం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో రానున్న ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అగ్ని ప్రమాదాల ముప్పు ఉందని ప్రభుత్వాన్ని హెచ్చరించామని తెలిపారు. అయితే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ఈరోజు అమీర్ పేట్ లో అగ్ని ప్రమాదం సంభవించిందని విమర్శించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించకూడదని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే తన వైఖరిని మార్చుకోకపోతే భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో శ్యామ్ సుందర్, కరణం కిరణ్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పౌరాణిక పద్య నాటకోత్సవం



పౌరాణిక పద్య నాటకోత్సవాలలో భాగంగా నాటక ప్రదర్శన నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** తెలుగు పౌరాణిక నాటక రంగంలో తనదైన ముద్ర వేసిన ఖిఆంధ్ర బాలగంధర్వఖి, ఖిపౌరాణిక నాటక చక్రవర్తిఖి షణ్ముఖి ఆంజనేయరాజు 30వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో పౌరాణిక పద్య నాటకోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి . తెలంగాణ రాష్ట్ర ఫిలిమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, భాషా సాంస్కృతిక శాఖల సౌజన్యంతో తెలుగు రత్న షణ్ముఖి వల్లూరు శ్రీహరి రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమ ప్రారంభంలో ఆద్య భోగరాజు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన సభికులను మంత్రముగ్ధులను చేసింది. అనంతరం ప్రదర్శించిన ఖిగయోపాఖ్యానం పౌరాణిక పద్య నాటకం నాటక ప్రియులను అలరించింది. ఇందులో కృష్ణుడిగా వల్లూరు శ్రీహరి రావు, జి.డి. నాయుడు తమ వాచికంతో మెప్పించగా, అర్జునుడిగా జి. మనిపాల్ రెడ్డి, సుభద్రగా సాయిలక్ష్మి చాగంటి అద్భుత నటనను కనబరిచారు. నామా చంద్రబాబు నాయుడు సంగీతం, బి. పరమేశ్వర్ మేకప్ నాటకానికి మరింత వన్నె తెచ్చాయి. సభా కార్యక్రమంలో భాగంగా పలువురు ప్రముఖులు షణ్ముఖి ఆంజనేయరాజు కళాసేవను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అతిథిలుగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ విడి రాజగోపాల్, డాక్టర్ ఎమ్.కె. రాము, త్యాగరాయగానసభ అధ్యక్షుడు కళా వి. ఎస్. జనార్దన్ మూర్తి, ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ బండారు సుబ్బారావు, లోకం కృష్ణయ్య, షణ్ముఖి విజయ కుమార్ రాజు, ఎ.ఎల్. కృష్ణారెడ్డి, లింగాపూరం భాస్కర రావు, పి. శ్రీనివాసరావు, డాక్టర్ అక్కిరాజు సుందర రామ కృష్ణ, రసమయి రాము పాల్గొన్నారు. సంగీత నిర్వహ డాక్టర్ నామా చంద్రబాబు నాయుడు. ఆహార్యం. బి. పరమేష్. నిర్వహణ వల్లూరు శ్రీ హరి రావు చేసారు.

## బస్తీలలో పర్యటించిన జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్

**సైదాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్

జాతీయ ఎస్‌టి కమీషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ శుక్రవారం ఐఎస్ సదన్ డివిజన్‌లోని చింతల్‌బస్తీ, సింగరేణి కాలనీ, ఖాజాబాగ్‌లలో పర్యటించారు. గుడిసెవాసులతో మాట్లాడి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీలలోని ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకోవడానికే తాము ఇక్కడికి రావడం జరిగిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా బస్తీలలో ఇంకా సమస్యలు తాండవిస్తుండడం దారుణమని అన్నారు. కనీస సౌకర్యాలు కూడా గుడిసెవాసులకు లేవన్నారు.

**అధికారులకు నోటీసులు ఇస్తాం..**

తాను పర్యటనకు వస్తున్న విషయంపై అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికి కొన్ని శాఖల అధికారులు రాలేదన్నారు. జాతీయ కమిషన్ సభ్యుడిగా తన పర్యటనకే రాని అధికారులు ప్రజలకు ఏమి మేలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. తన పర్యటనకు రాని అధికారులకు నోటీసులు ఇస్తామని, వివరణ తీసుకుంటామని, ఢిల్లీలోని కమీషన్ కార్యాలయానికి పిలిపిస్తామని స్పష్టం చేశారు. ప్రజల ముందుకు వస్తే, ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి వస్తుందనే, అధికారులు తన పర్యటనలో పాల్గొనలేదేమోనని అన్నారు. గతంలో నవాబుల భూములు ప్రస్తుతం ప్రజలకే చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి, బిజెపి నాయకులు జంగం మధుకర్‌రెడ్డి, వీరేంద్రబాబు, సిపిఐ నాయకులు శంకర్ నాయక్, సేవాలాల్ బంజారం సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు కొర్ర మోతీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తా

**-మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడిగా ఉద్యమకారుడు గుమ్మడి కుమార్**

**అత్తాపూర్ ఫిబ్రవరి20,ప్రభాతవార్త :**



బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ఎన్నో ఏళ్ళ తరువాత ఉద్యమకారునికి దక్కిన ఫలితమని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడిగా గుమ్మడి కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ,కార్తీక్ రెడ్డి చేతుల మీదగా నియమాక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం లక్ష్మిగూడలో సమావేశం నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్, రాజేంద్ర నగర్ బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ధర్మారెడ్డిలతో కలిసి గుమ్మడి కుమార్ మాట్లాడారు.... 2007 నుండి బిఆర్ఎస్‌లో ఉంటూ ధూంధాం కార్యక్రమంతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారుడుగా ఎంత పోరాటం చేశానని ఎన్నో ఏళ్ల పోరాటానికి మాజీ మంత్రి సబితా రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి లు గుర్తించి నాకు బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందన్నారు. వారిపై నమ్మకం ఉంచి అందర్నీ కలుపుకొని పార్టీ బలోపేతానికి బాధ్యతతో పని చేస్తానని అన్నారు. రాబోయే ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు. బిఆర్ఎస్ మహిళా నేత లక్ష్మి మాట్లాడుతూ.... బిఆర్ఎస్‌లో ఎన్నో ఏళ్ల తర్వాత ఓ ఉద్యమకారునికి తగిన ప్రాధాన్యత దక్కిందని గత కొన్ని సంవత్సరాలుగా దళిత ఉద్యమకారులు అనుచివేతకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ధర్మ రెడ్డి, ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ.... నూతన అధ్యక్షుడు గుమ్మడి కుమార్ కు అభినందనలు తెలిపారు. ఆయనకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పార్టీ బలపేతానికి కలిసి పోరాడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, రాజేష్, రాము యాదవ్, యాదయ్య,సరికొండ దుర్గేష్ ,పాల్గొన్నారు.

## సాహితీ దిగ్గజం పానుగంటి లక్ష్మీనరసింహారావు

**..డాక్టర్ నాళేశ్వరం శంకరం**



ప్రసంగిస్తున్న ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ నాళేశ్వరం శంకరం

**చిక్కడపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** తెలుగు సాహిత్యానికి పానుగంటి వారు అందించిన సేవలు వెలకట్టలేనివని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ నాళేశ్వరం శంకరం అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలోని కళామారుతి ఏసీ కళావేదికలో ఎందరో మహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా గానసభ , తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్దన మూర్తి అధ్యక్షతన సుప్రసిద్ధ సాహితీవేత్త పానుగంటి లక్ష్మి నరసింహ రావు యాది లో సభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో సాక్షి ఉపన్యాసాలతో అజరామరమైన కీర్తిని గడించిన్నారన్నారు. పానుగంటి వారి రచనలు నేటి తరానికి ఆదర్శమని కొనియాడారు. కళా వి.ఎస్. జనార్దన్ మూర్తి మాట్లాడుతూ, మహానుభావుల మధుర స్మృతులను గౌరవించుకోవడం మన బాధ్యతని పేర్కొన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త పి.యస్.ఆర్. మూర్తి, ప్రముఖ గాయని డాక్టర్ జి.ఎన్. శ్రీదేవి, వాహిణి ఇన్స్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ శంకరమంచి లక్ష్మీ ప్రియ పాల్గొని ప్రసంగించారు. కళామారుతి ఏసీ కళావేదికలో జరిగిన ఈ సభకు సాహితీ ప్రియులు, కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరై పానుగంటి వారికి ఘనంగా నివాళులర్పించారు.

## బాధ్యతలు చేపట్టిన బండ్లగూడ జోన్ డిప్యూటీ ఈవో, ఐఓఎస్‌లు



బండ్లగూడ జోన్ డిప్యూటీ ఈవో వేంకటేశ్వర్లును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** విద్యాశాఖ బండ్లగూడ జోన్ ఉప విద్యాశాఖ అధికారి (డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్-డిప్యూటీ ఈవో)గా బి.వేంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ హరిచందన చేసిన సామూహిక బదిలీలలో భాగంగా నాంపల్లి డిప్యూటీ ఈవో వెంకటేశ్వర్లును బండ్లగూడ జోన్ డిప్యూటీ ఈవోగా నియమించిన విషయం తెలిసిందే. అదేవిధంగా బండ్లగూడ మండల-1 డిప్యూటీ ఐఓఎస్‌లు ఎస్.లక్ష్మణ్ సింగ్‌ను నాంపల్లికి అక్కడి డిప్యూటీ ఐఓఎస్ జి.విశ్వనాథం గుప్తాను బండ్లగూడకు, బండ్లగూడ మండల -2 డిప్యూటీ ఐఓఎస్ కె.దశరథను ముషీరాబాద్ మండలం-2 డిప్యూటీ ఐఓఎస్‌గా అక్కడి డిప్యూటీ ఐఓఎస్ కె.బి.జయలక్ష్మిని బండ్లగూడ మండలం-2కు బదిలీ చేశారు. బండ్లగూడ మండలం -1 డిప్యూటీ ఐఓఎస్‌గా జి.విశ్వనాథం గుప్తా, బండ్లగూడ మండలం-2 డిప్యూటీ ఐఓఎస్‌గా కె.బి.జయలక్ష్మిలు తాజాగా బాధ్యతలు చేపట్టారు. తాజాగా బదిలీయైన మండల డిప్యూటీ ఐఓఎస్‌లు ఎస్.లక్ష్మణ్ సింగ్, కె.దశరథలు, పలు ఉపాధ్యాయ సంఘాలు ప్రతినిధులు నూతన డిప్యూటీ ఈవోను శాలువ, పుష్పగుచ్ఛంతో సన్మానించి శుభాకంక్షలు తెలియజేశారు.

## రచయితలకు పరిశోధన పరిశీలనలతో సరికొత్త కథలొస్తాయి : ప్రొఫెసర్ మృణాళిని

**వైభవంగా భూపతిచంద్ర స్మారక కథానికల బహుమతి ప్రదానోత్సవం**



విజేతలకు కథాపురస్కారాలు ప్రదానంచేస్తున్న మృణాళిని, కాంతారావు, శ్రీనివాస్, నరసింగరావు తదితర అతిథులు

**నాంపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** రచయితలను తెలుగు కథానికాలలో పరిశోధన, పరిశీలన ఉంటే సరికొత్త కథలు వస్తాయని కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి కన్వీనర్ ప్రొఫెసర్ సి.మృణాళిని సూచించారు. భూపతిచంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో సంస్థ చైర్మన్ ఎం.ఎల్.కాంతారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ సి.మృణాళి, గౌరవ అతిథులుగా కె.శ్రీనివాస్, మహమ్మద్ ఖదీర్‌బాబు, బి.నరసింగరావు తదితరులతో కలిసి భూపతి చంద్ర స్మారక కథానికల బహుమతి 2026 కింద ముందుగా కథా పురస్కారాలు 2026లను ప్రథమ బహుమతి సుంకోజి దేవేంద్రాచారి, ద్వితీయ బహుమతి పొత్తూరి సీతారామరాజు, తృతీయ బహుమతి పుప్పాల కృష్ణమూర్తిలను ఘనంగా సత్కరించి ప్రదానంచేసి, అనంతరం డా. ఎం.సుగుణరావు, చొక్కర తాతారావు, మొయిద శ్రీనివాసరావు, ఉయ్యూరు అనసూయ, ఇంద్రగంటి మధుసూదనరావులను ఘనంగా సన్మానించి ప్రోత్సాహక పురస్కారాలు ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపారు. ఎం.ఎల్.కాంతారావు అధ్యక్షోపన్యాసంలో ఈ పోటీల నిర్వహణలో వేదకుమార్ మణికొండ కట్టుబాటు, అంకితభావంతో చేసిన కృషి సూక్ష్మంగా, ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. రచయితలు, నాయనిర్ణేతలో ఆయన సమర్ధవంతమైన సమన్వయం, మూల్యాంకన ప్రక్రియపై జాగ్రత్త పూర్వక పర్యవేక్షణ, పోటీని పద్ధతి ప్రకారం నిర్వహించడం ద్వారా పారదర్శకత ఉన్నత ప్రమాణాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. రాజారెడ్డి, బిఎస్. రాములు, వి.సుబ్బయ్య, అమరవాది నీరజ, గౌరీశంకర్, డా. కిషోర్, హకీమ్ రమేష్, విజయకుమారి, కోట్ల వెంకటేశ్వరరెడ్డి, గరిపల్లి అశోక్‌లతోపాటు బాల రచయితలు, కవులు, కథాకథనకారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సిటీ కళాశాలలో బహుభాషా విద్యార్థి సమ్మేళనం





అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న సిటీ కళాశాల విద్యార్థులు

**చార్మినార్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** మన భాషా సంస్కృతుల మూలాలను ఎంత బాగా కాపాడుకుంటే అంతబాగా మన జీవితం శోభిస్తుందని ప్రభుత్వం సిటీ కళాశాల విద్యార్థులు తమ కవితా పఠనం ద్వారా వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాతబస్తీ ప్రభుత్వ సిటీ కళాశాలలో తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, ఇంగ్లీషు శాఖలు సంయుక్తంగా నిర్వహించిన బహు భాష కవి సమ్మేళనంలో వివిధ భాషల విద్యార్థులు పాల్గొన్నారు. సభను నిర్వహించిన చిక్కొండ్ర రవి తెలంగాణ భాషలోని పలుకుబడులు సుడికారం ఉట్టి పడేలా కవిత్వం రాయడం తన కిష్టమని, తల్లి గురించి రాసిన కవితను రవి వినిపించాడు. దేశం రంగురంగుల పూల తోట వంటిదని, హిందూస్తాన్ హమారా అంటూ దేశభక్తి జాతీయ సమైక్యత స్ఫూర్తితో మహమ్మద్ ఫారూఖీ చేసిన పూల గొడుగు కవిత గానం అందరినీ అలరించింది. ఆత్మ గౌరవంతో, ఆనందంతో ప్రతీ మనిషి జీవించాలని, ఆనంద ఎక్కడ ఉంటుందో అక్కడ ప్రపంచం ఉంటుందనే సందేశంతో సరోజ్ హిందీలో చదివిన ఖుద్ ఖుషీ కవిత విద్యార్థులను ఆలోచింపజేసింది. మహిళా సమానత్వాన్ని ప్రభోదిస్తూ ఎన్.మౌనిక ఆంగ్లంలో కవితను వినిపించగా, హిమానీ హిందీలో మంచి స్ఫూర్తి దాయకమైన కవితను వినిపించింది. అశ్వని, కరణ్, అబ్దుల్‌రబ్, ప్రకాష్ తదితర విద్యార్థులు తెలుగు, మరాఠీ, పర్షియన్, బంజారా భాషలో తమ భాష ప్రత్యేకతను తెలుపుతూ మాతృభాషలో కవితా పఠనం చేశారు. ఈ కార్యక్రమంలో డా.కోయి కోటీశ్వరరావు, డా. రాజేంద్రకుమార్, డా.ఆది రమేష్, డా.హక్, డా.కమల సుధ, డా. సుజాత అజ్మీర, కేతరీన తదితర అధ్యాపకులు పాల్గొని పర్యవేక్షించారు. వివిధ భాషా సంస్కృతులకు చెందిన విద్యార్థులు ఒకే వేదిక పైకి వచ్చి సమైక్యత భావనను చాటడం పట్ల అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ట



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న దృశ్యం

**నిజాంపేట్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ సర్కిల్ నిజాంపేటలో వెంకట సాయి హోమ్స్‌లో శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ట శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయం 5 గంటల నుంచి శాస్త్రోక్తంగా హోమం, శివ పార్వతుల కళ్యాణం, గోమాత పూజ, అన్నసమారాధన నిర్వహించారు. అలాగే సాయంత్రం స్వామివారి పల్లకీ సేవలో ఉత్సవ మూర్తులను కాలనీలోని అన్ని వీధుల్లో ఊరేగింపుతో పాటు భక్తి శ్రద్ధలతో కోలాటం, ఆట పాటల నృత్యాలతో సంబురంగా నిర్వహించారు. ఉదయం ఐదు గంటలనుంచి కాలనీ వాసులు కుటుంబ సమేతంగా భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొని తమ ఇష్ట దైవానికి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారికి వివిధ రకాల బంగారు ఆభరణాలతో అలంకరణ చేయడంతో పాటు స్వామివారిని పట్టు వస్త్రాలను ధరింపచేసి వేద పండితుల ఆశీర్వాదాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వెంకట సాయి హోమ్స్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, ఆహ్వానితులు తదితరులు పాల్గొన్నారు.

**జూనియర్ కళాశాల ప్రథమ వార్షికోత్సవ వేడుకలు**



వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

బోధన్ కామశాస్త్రీ శ్రీ విజయ సాయి జూనియర్ కళాశాల ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన కామశాస్త్రీ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షి ంచారు. కళాశాల డైరెక్టర్ కామశాస్త్రీ మాట్లాడుతూ జీవితంలో ఆటలు, పాటలు ముఖ్యమైనవే, కానీ విద్య అంతే ముఖ్యమని చెప్పారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకుని తల్లిదండ్రులు, కళాశాల, గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు. దొరలు దోచలేరు, దొంగలు ఎత్తుకపోలేరు, బంధువులు పంచుకోలేరు, కానీ విద్య ఒకటే అందించగలది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎండి శర్వాణి జయరాం, ప్రిన్సిపాల్ మల్లికార్జున్ దేవా రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నల్లాల వినయ్ కుమార్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జయభేరి గోపాల్ రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## షేక్ షావలీని పార్టీ నుంచి బహిష్కరించాం

**సిపిఐ (ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ ప్రకటన**

**సైఫాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** కమ్యూనిస్టు పార్టీ నైతిక విలువలు, మానసిక స్థైర్యం కోల్పోయి అరాచక గ్రూపులలో కలిసి పార్టీ నాయకత్వంపై వాల్‌పోస్టర్లు వేయడం, కరపత్రాలను పంచడం చేస్తున్న ఐఎఫ్‌టియు కార్యదర్శి పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు షేక్ షావలిని నెల రోజుల క్రితమే పార్టీ నుంచి బహిష్కరించడం జరిగిందని సిపిఐ (ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ తెలిపారు. అభ్యుదయ వాదులు, ప్రజలు, మేధావులు షావలి మాటలు నమ్మరాదని, ఆయన పార్టీకి ఏలాంటి నష్టం కలిగించినా సహించేది లేదని, ప్రజా కోర్టులో శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పద్మక్క, రాష్ట్ర కార్యదర్శి చట్టిబాబుతో కలిసి ఆయన మాట్లాడుతూ విలేకరిగా, ఎన్‌జీవో, టియు జెఎసి, ఇతర ప్రజా సంఘాలతో కలిసి షేక్ షావలి పనిచేస్తున్నారని, వాటికి వెళ్ళవద్దని పార్టీ చెప్పినప్పటికి తాను పార్టీ పరంగా ఉండలేనని, తాను వాటితోనే ఉంటానని షావలి చెప్పడం జరిగిందన్నారు. దీంతో జనవరి మాసం అత్యవసరంగా సమావేశమైన పార్టీ పొలిట్ బ్యూరో ఆయనను పార్టీ నుంచి బహిష్కరించడం జరిగిందని వివరించారు. వేల రూపాయలు ఖర్చు చేసి, వాల్‌పోస్టర్లు, కరపత్రాలు ముద్రించిన షావలికి డబ్బులు ఎక్కడ నుంచి వచ్చాయో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు.

## ఆరు దశాబ్దాలకు పైగా భారత్-జపాన్ మధ్య స్నేహం

**-రాష్ట్ర ఖజానా-లెక్కలశాఖ ఉపసంచాలకులు వసుంధర**



జపాన్ ప్రతినిధులతో వసుంధర, హైదరాబాద్ వైఎంసిఏ బృందం

**హైదరాబాద్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:**

"భారత్ మరియు జపాన్ దేశ ప్రజల మధ్య స్నేహ సంబంధాలు ఆరు దశాబ్దాలకు పైగా కొనసాగడం అపూర్వమైన విషయమని" రాష్ట్ర ఖజానా మరియు లెక్కల శాఖ ఉపసంచాలకురాలు జి. వసుంధర అన్నారు. జపాన్ తూర్పు ప్రాంతం వైజ్ మెన్ క్లబ్‌ల నిర్వహణలో సాయితమా వై.ఎం.సి.ఎ. నుంచి 8 మంది యువ సభ్యుల బృందం నగర పర్యటనకు విచ్చేసిన సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ వైజ్ మెన్ క్లబ్, హైదరాబాద్ వై.ఎం.సి.ఎ.లు సంయుక్తంగా వారి పరిచయ కార్యక్రమాన్ని నారాయణగూడ వై.యం.సి.ఎ. లో నిర్వహించారు. ఈ సందర్భంగా వసుంధర మాట్లాడుతూ ఇలాంటి సాంస్కృతిక పర్యటనలు వివిధ దేశాల ప్రజల మధ్య స్నేహ సంబధాలను, మైత్రిని పెంపొందిస్తాయని అన్నారు. జపాన్‌లోని నగోయ నగరం గుడ్ విల్ రాయబారి డాక్టర్ జి. ఉపేందర్ రెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించి, జపాన్ ప్రతినిధులను పరిచయం చేశారు. ఈ పర్యటన లో భాగంగా జపాన్ ప్రతినిధులు భారతదేశ సంస్కృతిని, సంప్రదాయాలను, ప్రజల జీవన విధానాన్ని, విద్యా బోధనా పద్ధతులను అధ్యయనం చేస్తారని వేమరాజు విజయకుమార్ వివరించారు. అలాగే చరిత్రాత్మక కట్టడాలను సందర్శిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో హైదరాబాద్ వై.ఎం.సి.ఎ. ప్రధాన కార్యదర్శి ప్రీస్లీ గైయస్, డాక్టర్ బి జె వినయ స్వరూప్, హైదరాబాద్ క్లబ్ అధ్యక్షురాలు నిష్టల సుధామాల, బివి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## తన్మయుల్ని చేసిన అనన్యాభినయం కూచిపూడి నృత్యవిన్యాసం

**రవీంద్రభారతి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**



జ్యోతిప్రకాసనంచేసి అనన్యాభినయం ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క, దేశపతి, సుధీర్‌రావు తదితర అతిథులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో గురు ఎం.సురేంద్రనాథ్, బిజినా సురేంద్ర మార్గదర్శకత్వంలో ప్రముఖ నృత్య కళాకారిణి అనన్య సురపనేని కూచిపూడి సోలో నృత్యప్రదర్శన ఆహుతులను తన్మయుల్ని చేసింది. కువైట్‌లో జన్మించినా భారతీయ సంస్కృతి, సంప్రదాయ శాస్త్రీయ నృత్యకళల పట్ల అమితాశక్తితో ప్రఖ్యాత నాట్యగురువులు వేదవల్లి, మాధవపెద్దిల వద్ద తన ఏడవయేట నుండే శిక్షణతో కొనసాగిస్తూ ఎన్నో ప్రతిష్టాత్మక వేదికలపై కూచిపూడి నాట్యవిన్యాసాన్ని ప్రదర్శించి ప్రశంసలందుకుంది. ఈనాటి కూచిపూడి సోలో నృత్య అనన్యాభినయ ప్రదర్శనలో ముందుగా గణపతి ప్రార్థన-కీర్తింతు ప్రారంభించి కామాక్షిస్తుతి, అర్ధనారీశ్వర స్తోత్రం, రాధికాకృష్ణ అష్టపది, తరంగం-గోవర్ధనగిరి, హంసనందిని తిల్లానా తదితర అంశాలను అద్భుత హావభావాలు, శృతి లయబద్ధంగా నర్తించి ప్రతీఒక్కరి మన్ననలు పొందింది. గురు ఎం.సురేంద్రనాథ్ నట్టువాంగం, ఎస్.సి.కౌశిక్ కళ్యాణ్ గాత్రం, కె.రాజగోపాలాచార్య మృదంగం, ఎ.శివకృష్ణ స్వరూప్ వయోలిన్, కె.ఉమావెంకటేశ్వర్లు వేణువు, డా. శ్రీకాంత్ తబలతో అద్భుత వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి రాష్ట్రమంత్రి సీతక్క, దేశపతి శ్రీనివాస్, హనుమంతరావు, రత్నశ్రీ, గురు సుధీర్‌రావు తదితరులతో కలిసి కళాకారిణి అనన్యను ఘనంగా సన్మానించి శుభాశీస్సులందజేసి గొప్ప నృత్యకళాకారిణిగా పేరొందాలని ఆకాంక్షించారు.



నియామకం పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

## కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం బ్లాక్ అధ్యక్షురాలిగా లహరి

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** మహిళ విభాగం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మండల పరిధిలోని చౌడారం గ్రామానికి చెందిన ఎదుగాని లహరి నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ, మండల అధ్యక్షుడు మీసం మహేందర్‌యాదవ్‌తో కలిసి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. నూతనంగా ఎన్నికైన లహరి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన, రావడానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావ్, ఇన్‌చార్జి మంత్రి వివేక్‌వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు, నియోకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సందబోయిన పర్శరాం, ఉడుతా జయంత్, రామకృష్ణ, అంతగిరి చంద్రశేఖర్, ద్యావ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ



గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి చేస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్ ఎరవుల కళ్యాణి క్రిష్ట భూమి పూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. పంచాయతీ భవన నిర్మాణం తర్వగా పూర్తిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. భవన నిర్మాణానికి స్థలాన్ని దానం చేసిన జిల్లా శ్రీనివాస్, జిల్లా వెంకటేష్, జిల్లా ప్రేమయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎంపివో శ్రీనివాస్‌వర్మ, కార్యదర్శి,గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా పోలు సంపత్



పోలు సంపత్‌ను సత్కరిస్తున్న సర్పంచ్‌ల దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా పోలు సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హుస్నాబాద్‌లోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చందు అధ్యక్షత వహించారు. సమావేశానికి హాజరైన మండల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు గాంధీనగర్ గ్రామ సర్పంచ్ పోలు సంపత్‌తో పాటు ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా పోతారం గ్రామ ఉపసర్పంచ్ బొమ్మగాని రాజ్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ గ్రామాల సమస్యలను సమిష్టిగా పరిష్కరించడానికి పోలు సంపత్ సమన్వయంతో ముందుకు తీసుకెళ్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మండల ఫోరం అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన సభ్యులతో పాటు ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సంపత్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన మండల అధ్యక్షులుగా ఎన్నికైన సంపత్, రాజులను సభ్యులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## స్వయం సహాయక సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న దృశ్యం

**పాపన్నపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** మహిళా సంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తోందని సర్పంచ్ పావని నరేందర్‌గౌడ్ అన్నారు. పాపన్నపేటలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ రూ. 10 లక్షలతో రెండు స్వయం సహాయక సంఘా భవన నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా అభివృద్ధికి ఉపాధితోపాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు రాములు, ఉపసర్పంచ్ సద్దాం హుసేన్, వార్డు సభ్యులు రాజు మాజీ ఉపసర్పంచ్ కలీం, నాయకులు సత్యగౌడ్, సంగమేశ్, శివయ్య, వివోఏలు, మహిళా స్వయం సహాయక సంఘం సభ్యులు ఉన్నారు.

## హుస్నాబాద్‌లో క్రైస్తవ ప్రార్థన మందిరం కూల్చివేత

### అర్ధరాత్రి ఉద్రిక్తత.. కఠిన చర్యలు తీసుకోవాలని నిర్వాహకుల డిమాండ్

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోఉన్న ఓ క్రైస్తవ ప్రార్థన మందిరాన్ని అర్ధరాత్రి కొంత మంది గుర్తుతెలియని దుండగులు కూల్చివేయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈఘటనతో ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనగా భక్తులు, నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రార్థన మందిర నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం కొన్నేళ్లుగా అదే స్థలంలో ప్రార్థన మందిరాన్ని నిర్వహిస్తూ వస్తున్నామని, ఈ స్థలానికి సంబంధించి గతంలో వివాదాలు తలెత్తినప్పటికీ, కోర్టును ఆశ్రయించగా తమకు అనుకూలంగా తీర్పు వచ్చినట్లు పేర్కొన్నారు. చట్టబద్ధంగానే ప్రార్థన మందిరాన్ని కొనసాగిస్తున్నప్పటికీ, కొందరు కావాలనే పదేపదే అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఇదివరకే రెండు మూడు సార్లు ప్రార్థన మందిరాన్ని కూల్చివేయగా, భక్తుల సహకారంతో మళ్లీ నిర్మించుకున్నామని,అయితే ఈసారి అర్ధరాత్రి సమయంలో కొంతమంది వ్యక్తులు వచ్చి ప్రార్థన మందిరాన్ని పూర్తిగా కూల్చివేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా నిర్వాహకులు అభివర్ణించారు. ఈ ఘటనకు బాధ్యులైనవారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రార్థన మందిరానికి భద్రత కల్పించాలని నిర్వాహకులు, భక్తులు డిమాండ్‌చేశారు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ పాకాల లక్ష్మారెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ ప్రారంభించారు. శాంతిభద్రతలు భంగంకలగకుండా పోలీసులు పర్యవేక్షణ పెంచారు.



ప్రార్థన మందిరం వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న క్రైస్తవుల దృశ్యం

# బంజారాల మనోభావాలతో చెలగాటమాడుతున్న మంత్రి

### బిజెపి మండల అధ్యక్షుడు భూక్య సంపత్‌నాయక్



మాట్లాడుతున్న సంపత్‌నాయక్

**హుస్నాబాద్ టౌన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** బంజారా సమాజ మనోభావాలను రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా అవమానిస్తున్నారని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్ ఆరోపించారు. శుక్రవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 20వ తేదీ వరకు నియోజకవర్గంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించకపోవడం బంజారా సమాజాన్ని తీవ్రంగా బాధించిందని, బంజారాల ఓట్లతోనే మంత్రి పొన్నం ప్రభాకర్ గెలిచి అదే బంజారా సమాజ ఆరాధ్యదైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతిపై కనీస స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు. సంవత్సరం క్రితమే బంజారా భవన్‌ను పూర్తి చేసి 15 ఫిబ్రవరి 2026 నాటికి అన్ని హంగులతో ప్రారంభిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఏడాది గడిచినా ఇప్పటివరకు పూర్తి చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడేందుకు దాదాపు 45 నియోజకవర్గాల్లో బంజారా సమాజం కీలకంగా ఓటేసిందని, అయినా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బంజారాలను అనేక విధాలుగా ఇబ్బంది పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు బంజారా బిడ్డలకు కనీసం మంత్రి పదవి ఇవ్వకపోవడం, క్యాబినెట్ హోదా కల్పించినా ప్రమాణస్వీకారం చేయించకపోవడం ప్రభుత్వ ద్వంద్వవైఖరిని స్పష్టంగా చూపుతోందన్నారు. బంజారాల ఆత్మాభిమానంపై దెబ్బకొడితే మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఫిబ్రవరి 15వ తేదీ కాకుండా వేరే రోజున అధికారికంగా జయంతి నిర్వహిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజనమోర్చా సిద్దిపేట మాజీ జిల్లా అధ్యక్షులు నునావత్ మోహన్‌నాయక్, బీజేపీ నాయకులు, మాజీ సర్పంచ్ రాజునాయక్, కెప్టెన్ చౌడు తండ ఉపసర్పంచ్ అర్జున్‌నాయక్ ఉన్నారు.



ఇందిరమ్మ ఇళ్లను గృహప్రవేశం ప్రారంభోత్సవం చేస్తున్న నిర్మలజగ్గారెడ్డి

## గ్రామాల అభివృద్ధి అధికార కాంగ్రెస్‌కే సాధ్యం

### టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మలజగ్గారెడ్డి

**సదాశివపేట, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):** గ్రామాల అభివృద్ధి అధికార కాంగ్రెస్‌కే సాధ్యమని టీజీఐఐసి చైర్మన్ తూర్పు నిర్మలజగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అంకెనపల్లి, ఎల్లారం, కోల్కూర్, నిజాంపూర్. గ్రామాలలో ఇంద్రమ్మ ఇండ్ల గృహప్రవేశం, వెల్టూరులో ఇంటికి ముగ్గు పోసి, రూ. 20 లక్షలతో సిసిరోడ్డు, కల్వర్టు నిర్మాణం పనులు ఆమె ప్రారంభించారు. అలాగే ఎల్లారం గ్రామంలో మహిళా శక్తి భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పేదల సంక్షేమాలు అధికార కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే సాధ్యమన్నారు. రానున్న జెడ్పిటిసి, ఎంపిటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, నాయకులు మాణిక్‌రెడ్డి, నిజాంపూర్ గ్రామ సర్పంచ్ తులసిసత్యనారాయణ, దుర్గాప్రసాద్, బాబు, ఆంజనేయులు,విట్టల్ ఆయాగ్రామాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న సర్పంచ్, గ్రామస్తులు

**హత్నూర, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** హత్నూర మండలం గోవింద్రాజ్‌పల్లి గ్రామంలో చేపడుతున్న గ్రామ సమాఖ్య భవనం నిర్మాణం పనులకు సర్పంచ్ బి.రాజు ఆధ్వర్యంలో శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ గ్రామ సమాఖ్య భవన నిర్మాణంతో పాటు గ్రామపంచాయతీ నిధులనుంచి గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు కూడా చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఉపసర్పంచ్ కృష్ణాగౌడ్, పంచాయతీ కార్యదర్శి లవయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో బైక్ ర్యాలీ

**నర్సాపూర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** గిరిజనుల ఆరాధ్య దైవమైనా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని గిరిజన యువకుల, నాయకుల అధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో శుక్రవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని అందంగా అలంకరించి వాహనంలో ఊరేగింపుగా బయలుదేరిన అనంతరం గిరిజన యువకులు తండా నాయకులు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో జై సేవాలాల్ జై జై సేవాలాల్ జై జై జగదాంబ అంటూ పెద్ద ఎత్తున లేదా నినాదాలు చేస్తూ నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తా నుండి బస్టాండ్ రోడ్డు మీదుగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, శ్రీ జగదాంబ ఆలయం వరకు సాగింది.ఈ ర్యాలీలో యువకులు డిజె సౌండ్‌ల పాటలతో డాన్స్‌లు చేస్తూ అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ , బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్.మాజీ కౌన్సిలర్ గోద రాజేందర్, కౌన్సిలర్ చింతకుంట శ్రీకాంత్ , కౌన్సిలర్ మన్నే నిరంజన్, బిజెపి మండల అధ్యక్షులు నీలి నాగేష్, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ , గిరిజన నాయకులు, సామ్యా నాయక్ , దన్‌సింగ్ నాయక్, పెంట్యా నాయక్, మాజీ సర్పంచ్ సామ్యా నాయక్, రమేష్ నాయక్, లాలూ నాయక్,చెన్యా నాయక్ గణేష్ నాయక్ రవి నాయక్, బిజెపి నాయకులు మరియు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఐమాక్స్ లైట్లతో విరజిమ్ముతున్న వెలుతురు

**వెల్దుర్తి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మెయిన్ రోడ్‌లో గత కొంతకాలం నుండి ఐమాక్స్ లైట్లు రాకపోవడంతో ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో వెల్దుర్తి నూతన సర్పంచ్‌గా ఎన్నికైన దండం ఆదర్శ్. ఉప సర్పంచ్ కమ్మరి శ్రావణ్ ఐమాక్స్ రేట్లను ఏర్పాట్లు చేయించారు. దీంతో శుక్రవారం స్థానిక మెయిన్ రోడ్‌లో లైట్లు బిగించడంతో వెలుతురు విరిజిమ్ముతున్నా.. గ్రామ అభివృద్ధి తమ లక్ష్యమని వారు తెలిపారు. ఐమాక్స్ రేట్లు బిగించడానికి జెసిబి యంత్రంతో ఎలక్ట్రీషియన్లతో ఏర్పాటు చేయడం. గ్రామ ప్రజ కల సహకారం అయింది.

## ప్రభుత్వ నిర్లక్షానికి వ్యతిరేకంగా గన్‌పార్క్ గర్జన

### -తెలంగాణ రాజ్యాధికార పార్టీ మెరుపు ధర్నా

**గుమ్మడిదల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** హైదరాబాద్ గన్‌పార్క్ వద్ద తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెరుపు ధర్నా రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించింది. ప్రజాసమస్యలను పక్కనపెట్టి పాలకులు అధికారమత్తులో మునిగిపోయారని మండిపడుతూ, గుమ్మడిదల మున్సిపాలిటీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకుడు నీరుడి శివకుమార్ నేతృత్వంలో పార్టీశ్రేణులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, నిరుద్యోగం, ధరల పెరుగు దల, ప్రజాసంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యంపై గళమెత్తిన నాయకులు- ఇక ప్రజల సహనం హద్దులు దాటింది అంటూ హెచ్చరించారు. ప్రజల పక్షాన పోరాటం ఆగదని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టంచేశారు.



గన్‌పార్క్ ధర్నాలో పాల్గొన్న గుమ్మడిదల నాయకులు

## అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**కొమురవెల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కేజీవీబీ పాఠశాలలో అసిస్టెంట్‌కుక్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో కోనేటి రవి శుక్రవారం తెలిపారు. తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయడానికి స్థానికులైన మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 7వ తరగతి చదివి ఉంటి 360 మందికి వంట చేయగల సామర్థ్యం కలిగి ఉండాలన్నారు.ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 24లోపు దరఖాస్తులను పాఠశాల సమయంలో అందజేయాలన్నారు. అనంతరం ఇంటర్వ్యూ అదారంగా డిఈఎంఓ అభ్యర్థిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

## ప్రతి రోజు వ్యాయామం చేయాలి

**బెజ్జంకి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** మంచి ఆరోగ్యపు అలవాట్లను పెంపొందించుకుని ప్రతి రోజు క్రమం తప్పకుండా వ్యాయామం, శరీరానికి సరిపడ నీళ్లు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని డాక్టర్ శ్వేతా విద్యా ప్రకాష్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమికపాఠశాలలో శుక్రవారం మాజీ ఎంపిటిసి కొండ్ల వెంకటేశం ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి వైద్యులు కొండ్ల విద్యప్రకాష్ విద్యార్థులతో ఆరోగ్య చర్చ నిర్వహించి అనంతరం అత్యవసర పరిస్థితుల్లో మనుషుల ప్రాణాలు కాపాడే సిపీఆర్ పద్ధతిని వివరించి విద్యార్థులచే ప్రయోగాత్మకంగా చేయించారు.అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మాట్లాడారు. పిల్లలకు చిన్నప్పటి నుంచి పెంపొందించుకునే ఆరోగ్యపుటలవాట్లు వారి భవిష్యత్ ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులను కాపాడేందుకు సిపీఆర్ ఏలా ఉపయోగపడుతుంది దాని ప్రాముఖ్యతను వివరించారు. కార్య క్రమంలో మండల విద్యాధికారి మహతి లక్ష్మీ, హెచ్‌ఎం శ్రీరాములు, రేవతి, వడ్లకొండ శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నగదు బహూకరణ

**కొమురవెల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** మండలంలో 2024-25 విద్యా సంవత్సరంలో టెన్త్‌లో శతశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను శుక్రవారం బిఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ అభినందిం చారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మండలంలో ప్రథమ, ద్వితీయస్థానాలలో నిలచిన విద్యార్థులకు బిఆర్‌ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగదు బహుకరించారు. మొదటిస్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.11,116, రెండో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ. 5,116 నగదు అందజేశారు. అనంతరం బిఆర్‌ఎర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచే విద్యార్థులకు రూ.21,116, రూ.11.116 అందజేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే టెన్త్ పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష సమాగ్రి అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో కోనేటి రవి, కాంప్లెక్స్ హెచ్‌ఎం రమేష్, ఐనాపూర్ హెచ్‌ఎం శ్రీనివాస్, కొమురవెల్లి సర్పంచ్ గొల్లపల్లి పద్మ అంజనేయులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు వెంకటేష్, ఉపాధ్యాయులు చింతల వెంకటేష్, బుర్ర శ్రీనివాస్, పూర్ణచందర్, కృష్ణంరాజు, తిరుపతి, స్వామికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల అందజేత

**కొండపాక, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** చదువే అన్ని సమస్యల పరిష్కరానికి మార్గమని మండల విద్యాధికారి బచ్చలి సత్తయ్య అన్నారు. శుక్రవారం కుకునూరుపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తర గతి చదువుతున్న 100 మంది విద్యార్థులకు మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006 సంవత్సరం పూర్వవిద్యార్థులు మైత్రి ఫౌండేషన్ స్థాపించి విద్యార్థు లకు సహాయపడుతూ చాలా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పౌండేషన్‌సభ్యులను ఆయన అభినందించారు. పౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులకు ఉపయోగపడుతాయనే ఉద్దేశంతోనే పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. 2006 సంవత్సరంలో పదవతరగతి పరీక్షలో అధికమార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందిస్తామన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కొండపాక, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దుద్దెడ గ్రామ ఇందరమనకమిటీ సభ్యుడు మిద్దె నరేష్ తండ్రి తిరుపతి గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న డిసిసిబి మాజీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి మృతుడి భార్యకు రూ॥ 10 వేల ఆర్థిక సహాయాన్ని బూర్గుల సురేందర్ ద్వారా అందించారు. కాంగ్రెసనపార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగరావు రూ॥ 5 వేలను, మాజీ సర్పంచ్ అరెపల్లి మహదేవ్‌గౌడ్ రూ॥ 5 వేలను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మిద్దె శివకుమార్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో నడవాలి : ఎమ్మెల్యే సునీతరెడ్డి

**నర్సాపూర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మెల్యే సునీతరెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకొని నర్సాపూర్‌లోని సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరం వద్ద అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీతరెడ్డి హాజరై మాట్లాడుతూ, బంజరుల జీవితాల్లో మార్పు రావాలని సేవాలాల్ మహారాజ్ పోరాటం చేశారన్నారు. ధర్మ రక్షణ కోసం సేవాలాల్ మహారాజ్ తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తు చేశారు. నర్సాపూర్‌లో ఎస్టి కమ్యూనిటీహాల్, జగదాంబ మాత మందిర అసంపూర్తిగా నిలిచిపోయిన పనులకు రూ. 2 లక్షలతో విరాళంతోపాటు 20 లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆమె తెలిపారు అంతకుముందు అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీగా సేవాలాల్ మందిరం వరకు ర్యాలీగా వచ్చి జగదాంబ మాతకు ఆమె పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యూఓ నీలిమ, మున్సిపల్ చైర్మన్ లక్ష్మీరాజుయాదవ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, గిరిజన సంఘం నాయకులు పెంట్యానాయక్ సామ్య నాయక్ చెన్యా నాయక్ గణేష్ నాయక్ రవి నాయక్ కౌన్సిలర్లు సునీత బాల్ రెడ్డి రవి గిరిజనులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతరెడ్డి

## వీరాంజనేయస్వామి ఆలయానికి ప్రధాన ప్రవేశద్వారం



ఆలయ ప్రధానద్వారం ఏర్పాటుచేస్తున్న దృశ్యం

**సదాశివపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** హనుమాన్‌నగర్‌లోని వీరాంజనేయస్వామి ఆలయానికి ప్రవేశద్వారం ఏర్పాటుచేయడం జరిగింది. ఈసందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ, ఆలయకమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ ప్రవేశద్వారానికి అర్చకులచే వేదమంత్రాలతో, పూజల నిర్వహించి ఏర్పాటుచేయడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, హనుమాన్‌నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం పరీక్షలు-పూర్తయిన ఏర్పాట్లు

### -టిజిటిడబ్ల్యుయుఆర్‌జెసి ప్రిన్సిపాల్ ప్రియాంక

**సిర్గాపూర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని బాలికల టిజి టిడబ్ల్యుయుఆర్‌జెసి ఈ నెల 22న నిర్వహించే పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ప్రిన్సిపాల్ ప్రియాంక్ తెలిపారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ పలు సూచనలు చేశారు. విద్యార్థులు పరీక్షహాల్‌కు 10గంటలకు చేరుకోవాలన్నారు. పరీక్షకు అరగంటముందు పరీక్షాకేంద్రంలోనికి హాల్‌టికెట్‌తో చేరుకోవాలన్నారు. విద్యార్థులు ఆధార్ కార్డును సైతం తీసుకుని రావాలని ప్రిన్సిపాల్ ప్రియాంక సూచించారు.

## శాంతినికేతన్ పూర్వ విద్యార్థులు పిజి మెడికల్‌లో ఉత్తమర్యాంకులు

**సదాశివపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణంలో గత 28 సంవత్సరాలుగా నడపబడుతున్న శాంతినికేతన్ విద్యాలయం విద్యార్థులు ఎన్నోరంగాలలో అద్భుత ప్రతిభను చాటి ఉత్తమపౌరులుగా ఎదగడం శాంతినికేతన్ విద్యాలయానికి గర్వకారణం అని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాలిపటేల్ ప్రభు అన్నారు. ఈరోజు ఎంబిబిఎస్ పూర్తి చేసుకొని మాస్టర్ ఆఫ్ సర్జరీ నందు మా పాఠశాల పూర్వ విద్యార్థులు డి. శ్రావణి, శ్రీశైలంలు ఉత్తమర్యాంకులు సాధించినందుకు విద్యార్థులను పాఠశాల యాజమాన్యం మాలిపటేల్ ప్రభు ఘనంగా సన్మానించారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి



మహిళాసంఘం భవనానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని సర్పంచి చిలుకా నాగరాజు అన్నారు. మండలపరిధి సూరారం గ్రామంలో మంజూరైన మహిళా సమైక్య భవనానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. స్వయం సహాయక మహిళలు ఆర్థికంగా ఎదగాలని సర్పంచి ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు శంభుని రాజ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ మహిళాసంఘాలకు మౌలిక సదుపాయాల కల్పనకు మహిళాసంఘం భవనం ఎమ్మెల్యే రోహిత్‌రావు సహకారంతో మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాంపల్లి, ఉపసర్పంచి మల్లేశం, వార్డుసభ్యులు మహేందర్, గోవర్ధన్‌రెడ్డి, ఆంజనేయులు, నాయకులు సత్యనారాయణ, కృష్ణ, శ్రీనివాస్, భూపతి, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని హార్ట్ టూ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రవికుమార్ తెలిపారు. మండల పరిధి ధర్పల్లిలోని జడ్పి ఉన్నతపాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 38మంది విద్యార్థినీవిద్యార్థులకు హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో, విద్యుత్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ స్వప్న సహకారంతో పరీక్షా సామగ్రిని శుక్రవారం అందించారు. విద్యార్థులకు పరీక్షాసామగ్రిని అందించిన స్వప్నకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్‌చౌదరి, నరేష్‌కుమార్, శ్రీనివాస్, సమద్, రఘుషా, జ్యోతి, రవీందర్, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదలలో ఘనంగా ఇందిరమ్మ గృహప్రవేశాలు



మద్దెల సుజాత నూతనగృహ ప్రవేశం చేసిన దృశ్యం

**గుమ్మడిదల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన మిద్దెల సుజాత, భర్త అశోక్‌కుమార్, నర్సమ్మ అంజయ్య, చిత్తారి అంజమ్మల నూతన గృహప్రవేశం ఘనంగా జరిగింది. నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఒక వరం లాంటిదని ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మున్సిపల్ చైర్మన్ కుమార్‌గౌడ్, చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు మాధవి, నాయకులు సత్యనారాయణ, అంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, డప్పు శ్రీనివాస్ తదితరులు పాల్గొని గృహ యజమానులను అభినందించారు.

## ప్రజల ఆకాంక్షలే మా పాలనకు దిక్సూచి

### -అనంతారం గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం



సర్పంచి కొమ్ము శ్రీనివాస్ శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలపరిధిలోని అనంతారంగ్రామంలో ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, గ్రామాభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తున్నామని గ్రామసర్పంచి కొమ్ము శ్రీనివాస్ స్పష్టంచేశారు. సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కీలక మౌలికవసతుల కలను నిజంచేసే దిశగా అడుగులు వేస్తూ, జిల్లాపరిషత్, మండలపరిషత్ పాఠశాలలకు ప్రహరీగోడ నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈపనులకు ప్రభుత్వం నుంచి రూ.20 లక్షలు మంజూరు కావడం గ్రామప్రజల్లో ఆనందం కలిగించింది. గ్రామంలోని దారుణ స్థితిలో ఉన్న అంతర్గత రహదారులకు చెక్‌పెడుతూ, గ్రామపంచాయతీ నిధుల నుంచి రూ.10 లక్షలు వెచ్చించి సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డితో కలిసి భూమిపూజ చేసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్‌గౌడ్, ఈవో సురేష్, వార్డుసభ్యులు సాయిరెడ్డి, రాములు, మంగ, పావని, అశ్విని, నాయకులు చిమ్ముల నరేందర్‌రెడ్డి, హుస్సేన్, టి.రాజు, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్ మహేష్ యాదవ్, రమణ, సాయిగౌడ్, లక్ష్మణ్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## సుల్తాన్‌పూర్ జెఎన్టీయులో సేవాలాల్ జయంతి



సుల్తాన్‌పూర్ జెఎన్టీయులో సేవాలాల్ జయంతి వేడుకల దృశ్యం

**చౌటకూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని సుల్తాన్‌పూర్‌గ్రామంలోని జెఎన్టీయు ఇంజనీరింగ్ కళాశాలలో గిరిజన ఆరాధ్యదైవం సంత్‌సేవాలాల్‌మహారాజ్ 287వజయంతిని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సేవాలాల్‌మహారాజ్ చిత్రపటానికి పూజాకార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అడ్మిషన్స్ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేట్ ప్రొఫెసర్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ లావుడ్య సైదా హాజరై, సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి సమాజోద్ధరణకు సేవాలాల్‌మహారాజ్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాఘవేందర్‌రావు, ఆయా విభాగాల హెచ్‌ఓడిలు, ప్రొఫెసర్లు అశోక్, దేవిసింగ్, రవీందర్, జగన్, పెంట్యా నాయక్, రమేష్ రాథోడ్, రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ కార్యాలయాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ సింధు



సీనియర్ సిటిజన్ కార్యాలయం ప్రారంభిస్తున్న మాజీకార్పొరేటర్ సింధు

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
భారతీనగర్ డివిజన్ పరిధిలోని విద్యుత్‌నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన నూతన సీనియర్ సిటిజన్ కార్యాలయాన్ని శుక్రవారం బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి వెన్నవరం ఆదర్శరెడ్డి మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శరెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబ్జీ, సంగారెడ్డి జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వైకుంఠరావు, కార్యదర్శి రామారావు, బిఆర్ఎస్ నాయకులు పాటి సత్యనారాయణ, దేవేంద్రచారి, జావిద్, జగన్మోహన్‌చారరి, యూసుఫ్, నర్సింహాచారి, వెంకట్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్‌లను సన్మానించిన బంజారా నాయకులు



మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్‌లను సన్మానిస్తున్న బంజారా నాయకులు

**జహీరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనూస్, 7వ వార్డు కౌన్సిలర్ వకీల్ చౌవాన్‌లను శుక్రవారం పట్టణంలోని హౌజింగ్ బోర్డులోని బంజారాభవన్‌లో బంజారానాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా బంజారానాయకులు మాట్లాడుతూ హౌజింగ్ బోర్డు కాలనీలోని అర్థాంతరంగా లెంటల్ లెవల్‌లో ఆగిపోయిన బంజారాభవన నిర్మాణానికి సహకరించాలని చైర్మన్, కౌన్సిలర్‌లకు వినతి చేశారు. భవననిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని చైర్మన్ మహ్మద్ యూనుస్ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎఐబిఎస్ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవార్ శ్రీనివాస్‌నాయక్, సర్పంచులు ప్రేమ్‌సింగ్ రాథోడ్, సుభాష్‌జాదవ్, చందర్‌పవార్, నారాయణచౌహాన్, మల్చల్లా తాండ, మిర్జంపల్లి ఉపసర్పంచులు శ్రీనివాస్ బానోత్, రమేశ్, కాంగ్రెస్ నాయకులు, జహీరాబాద్ పార్లమెంట్ ఎస్‌టి సెల్ అధ్యక్షులు రాజు బానోత్, బంజారానాయకులు రామ్‌సింగ్, ఆకాషచౌహాన్, పూల్‌సింగ్ పవార్, సంజుపవార్, శీను రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీని తనిఖీచేసిన డిడబ్ల్యుఓ



అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీచేస్తున్న డిడబ్ల్యువో లలితకుమారి

**చౌటకూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని శివంపేట, సుల్తాన్‌పూర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమశాఖ అభివృద్ధి అధికారిణి లలితకుమారి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. శివంపేటలోని 1,2,3 అంగన్‌వాడీ కేంద్రాలను, సుల్తాన్‌పూర్‌లోని 1,2 కేంద్రాలను సందర్శించి చిన్నారులకు అందచేస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్యలక్ష్మి మెనూ ప్రకారం అందిస్తున్నారా అని ఆరాతీశారు. ప్రీస్కూల్‌లో పిల్లలు నిర్వహించిన కార్యక్రమాలను లలితకుమారి తిలకించారు. కార్యక్రమంలో జోగిపేట ప్రాజెక్టు సిడిపిఓ ప్రియాంక, పర్యవేక్షకురాలు అమృతవాణి, అంగన్‌వాడీ కార్య కర్తలు శ్యామల, మీనాక్షి, కవిత, షాహెదాసుల్తానా పాల్గొన్నారు.

## వరిసాగును పరిశీలించిన వ్యవసాయ అధికారులు



వరిపంటల సాగును పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

**చౌటకూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చౌటకూరులో వరి పంటల సాగును హైద్రాబాద్‌లోని రాజేంద్రనగర్ వ్యవసాయ అధికారులు శుక్రవారం పరిశీలించారు. రైతులు సాగుచేస్తున్న పంటలను, పాడి సాగు కయ్యే ఖర్చులు, శాస్త్రీయ పంటల సాగు, మద్దతు ధర ఖర్చులను ఆడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రి కల్చర్ యూనివర్సిటీ ఎకానమిక్స్ డిపార్ట్‌మెంట్ కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ స్కీం డైరెక్టర్ ఆర్.విజయ్‌కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ డాక్టర్ డిఏ రజనిదేవి, అసిస్టెంట్ స్టాటిస్టిషన్ డా. బి.ఉదయ్‌రాజ్, పర్యవేక్షకులు రామ్‌చరణ్‌తేజ, తమిళనాడుకు చెందిన ఫీల్డ్ ఆఫీసర్లు, ఏఈఓ లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పిహెచ్‌సిలో వైద్య సేవల మాయాజాలం..!

-రోగులకు చికిత్స చేస్తున్న స్టాఫ్‌నర్స్
-డాక్టర్లు గల్లంతు - రోగులకు నానాతిప్పలు
-మధ్యాహ్నమే మూసిన వైద్య సేవలు
-మారుమూల మండలంలో అనాథలైతున్న రోగులు




అక్కన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దృశ్యం

**అక్కన్నపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
అక్కన్నపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో లేక పోవడంతో శుక్రవారం రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. ప్రతిరోజూ ఈ ఆరోగ్యకేంద్రంలో 80 మందికి పైగా ఓపి నమోదు అవుతుండగా, ముఖ్యంగా శుక్రవారాల్లో స్థానికులతోపాటు మారుమూల గ్రామాలు, గిరిజన తండాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు వైద్యసేవల కోసం తరలి వస్తుంటారు. అయితే వైద్యులు అందుబాటులో లేకపోవడంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఉదయం నుంచే ఓపి కోసం వేచి ఉన్నా, మధ్యాహ్నానికి కూడా డాక్టర్ రాకపోవడంతో పలువురు రోగులు వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో స్టాఫ్‌నర్స్ వచ్చిన రోగులకు పరిమితంగా మందులు అందించి పంపించారు. సరైన వైద్య పరీక్షలు లేకుండానే మందులు ఇవ్వడంపై రోగులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయమై ప్రభాతవార్త వైద్యాధికారి శ్రీనివాసులను సంప్రతించగా తాను డిఎంహెచ్‌ఓ ఆదేశాల మేరకు హుస్నాబాద్‌లోని స్మైల్ హాస్పిటల్‌కు తనిఖీకి వెళ్లాల్సి వచ్చిందని, తాను అక్కన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇన్‌చార్జ్ మాత్రమేనని, తన రెగ్యులర్ డ్యూటీ మీర్జాపూర్‌లోనిదని వివరణ ఇచ్చారు. అయితే అక్కన్నపేట మండలం మారుమూల ప్రాంతంగా ఉండటంతోపాటు గిరిజన జనాభా అధికంగా నివసించే మండలం కావడం, ఇటువంటి ప్రాంతంలో శాశ్వత వైద్యుడు లేకుండా కేవలం ఇన్‌చార్జ్ వ్యవస్థతో నడపడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ లేని పిహెచ్‌సి మాకెందుకు.. గిరిజనుల ఆరోగ్యంతో ఆటలాడవద్దు అంటూ మండలప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్కన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెంటనే శాశ్వత డాక్టరును నియమించి, నిరంతర వైద్యసేవలు అందించాలని మండలప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## కలెక్టరును కలిసిన మున్సిపల్ చైర్మన్



కలెక్టరును కలిసిన మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్‌లు అంజమ్మ, రేణుక

**సదాశివపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
శుక్రవారం సంగారెడ్డిలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో టిజిఐఐసి నిర్మలా జగ్గారెడ్డి సమక్షంలో సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు కలెక్టర్ ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇవ్వడం జరిగింది. కలెక్టర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ రేణుక చిరుకు శుభాకాంక్షలు తెలిపారు.

## సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ



మురుగుకాల్వ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచి సుజాత

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
మండల పరిధి కామారం గ్రామంలో శుక్రవారం అంతర్గత మురుగు కాల్వలు, సిసి రోడ్డు నిర్మాణానికి సర్పంచి గడ్డం సుజాత భూమిపూజ చేశారు. గ్రామ పంచాయతీ నిధుల నుండి ఈ పనులను చేపట్టినట్లు సర్పంచి సుజాత, ఉప సర్పంచి సుధాకర్ తెలిపారు. కార్యక్రమంలో పిఆర్ సైట్ ఇంజనీర్ మహేందర్, పంచాయతీ కార్యదర్శి సుమలత, వార్డు సభ్యులు సిద్దిరాములు, చంద్రశేఖర్, అనురాధ, మంగమ్మ, గోపాల్,ఎల్లం, నాగయ్య, శోభయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను అరికట్టండి



ఎంపిడిఓ దామోదర్‌కు ఫిర్యాదుచేస్తున్న గ్రామస్థులు

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేరుతో అక్రమంగా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని మండలంలోని జంగరాయి, చందాపూర్ గ్రామస్థులు ఎంపిడిఓ దామోదర్‌కు ఫిర్యాదు చేశారు. దళారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసమని తమ గ్రామ శివారులోని వాగులో నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. గత కొంతకాలంగా అర్ధరాత్రి సమయంలో దళారులు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని కోరారు.

## మున్సిపల్ విజేతలను సన్మానించిన మాజీమంత్రి



మున్సిపల్ విజేతలను సన్మానిస్తున్న మాజీ మంత్రి హరీష్‌రావు

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని ఆయా మున్సిపాలిటీలకు ఈ నెల 11న జరిగిన ఎన్నికల్లో విజేతలుగా నిలిచిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు, చైర్మన్, వైస్ చైర్మన్‌లను శుక్రవారం రామచంద్రాపురంలోని బిఆర్ఎస్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి వెన్నవరం ఆదర్శరెడ్డి నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధించిన విజయం పార్టీపై, ప్రజల విశ్వాసానికి నిదర్శనమని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు, ఓటర్లకు, మున్సిపాలిటీల ఇంచార్జిలకు ఆదర్శ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా మున్సిపాలిటీల చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, ఇంచార్జిలు, నాయకులు పాల్గొన్నారు.

## ఆర్‌ఆర్‌నగర్ కాలనీ అభివృద్ధికి సహకరించండి

-ఎమ్మెల్యేకు వినతిచేసిన కాలనీవాసులు



ఎమ్మెల్యేకు వినతిచేస్తున్న కాలనీవాసులు

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ కాలనీ పరిధిలోని రామచంద్రారెడ్డినగర్ కాలనీ అభివృద్ధికి సహకరించాలని కాలనీ అధ్యక్షులు వెన్నవరం మల్లారెడ్డి ఆధ్వర్యంలో కాలనీ కమిటీ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి వినతిచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. నూతనంగా ఏర్పాటయిన కాలనీ కమిటీ బాధ్యులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, వీరారెడ్డి, మల్లారెడ్డి, సంతోష్ రెడ్డి, గోపాలకృష్ణ, శ్యామ్, భాస్కర్‌రెడ్డి, సంజీవరెడ్డి, యాదయ్య, రామకృష్ణారెడ్డి, అంజిరెడ్డి, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

**సంత్ గురురవిదాస్ దేవాలయంలోఎమ్మెల్యే పూజలు...**
భారతీనగర్ డివిజన్‌పరిధిలోని బొంబాయికాలనీలోని సంత్ గురురవిదాస్ దేవాలయంలో సంత్ రవిదాస్ 649వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీకార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, అంజయ్య, నాయకులు పరమేష్‌యాదవ్, ఐలేష్‌యాదవ్, రామచంద్రాపురం మోచిసంఘంచైర్మన్ దశరథ్, సలహాదారు నర్సింగ్‌రావు, అధ్యక్షులు తానాజీ, శివరాజ్, అంబదాస్, శ్రావణ్‌కుమార్, సురేష్ పాల్గొన్నారు.

## సూరారంలో ఉచిత వైద్య శిబిరం

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
చిన్నశంకరంపేట మండల పరిధి సూరారంలో శుక్రవారం మెడిసిటి ఆసుపత్రి మేడ్చల్ వారి సౌజన్యంతో గ్రామంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 100మందికి పైగా గ్రామస్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. కార్యక్రమంలో వైద్యులు కుమార్, నాగార్జున, సర్పంచి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం

-పిసిసి మెంబర్ శ్రీనివాస్



పిసిసి సభ్యులును సన్మానిస్తున్న లబ్దిదారుడు

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
పేదల సంక్షేమమే కాంగ్రెస్‌పార్టీ ప్రధాన లక్ష్యమని పిసిసి మెంబర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ నియోజకవర్గం మండలంలోని తూర్కపల్లి గ్రామానికి చెందిన కమ్మరి లక్ష్మయ్యకు మంజూరైన ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం జరిగింది. ఈకార్యక్రమానికి పిసిసిసభ్యుడు కె.శ్రీనివాస్ హాజరై కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కలగాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ గృహపథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతివారికి గృహ సౌకర్యం అందేలా కట్టుబడి పనిచేస్తున్నామని పేర్కొన్నారు. పేద ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడటానికి గృహం ఎంతో ప్రధానమని, సొంత ఇల్లు కలగడం ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన విషయం అని అన్నారు. ఇందిరమ్మ గృహ పథకం ద్వారా అనేక కుటుంబాలు సురక్షితమైన నివాసాన్ని పొందుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి ఇది ఒక కీలక అడుగు అని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వివిధ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని లక్ష్మయ్య కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ సర్పంచి ప్రతాప్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచి సాయిరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ, కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి, భూపాల్‌రెడ్డి, సుధాకర్, జ్ఞానేశ్వర్, బసవరాజు, దామోదర్, దత్తగౌడ్, విట్టల్, సాయిలు, దుర్గాగౌడ్ తదితరులున్నారు.

## ఆడపడుచు వివాహానికి సర్పంచి సహాయం

**మనూర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
పంచాయతీ ఎన్నికల సందర్భంగా చేసిన హామీమేరకు మండల పరిధిలోని దోసపల్లి సర్పంచి శుక్రవారం వివాహితమహిళకు రూ.11,016 ఆర్థికసహాయం అందచేశారు. న్యాల్‌కల్‌మండలంలోని రుక్మాపూర్‌గ్రామానికి చెందిన వీర్‌శెట్టి కుమారుడు శ్రీకాంత్‌తో మనూర్ మండలపరిధిలోని దోసపల్లిగ్రామానికి చెందిన బిరాదర్ సంగ్‌శెట్టి కుమార్తె లక్ష్మితో శుక్రవారం న్యాల్‌కల్ మండల పరిధిలోని ముంగిగ్రామ శివారులోని శ్రీ ఆదిలక్ష్మి ఆలయంలోని ఫంక్షన్ హాల్‌లో వివాహం అంగరంగవైభవంగా నిర్వహించారు. వివాహానికి హాజరైన సర్పంచి దత్తు బిరాదార్ వధువుకు ఆర్థికసహాయంచేసి నూతనదంపతులకు ఆశీర్వచనాలు అందించారు.

## విద్యార్థులకు హ్యుందాయ్ మోటార్ చేయూత

**ఝరాసంగం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన ఝరాసంగం పరిధిలోని ఎస్సి, బిసి వసతి గృహాల విద్యార్థులకు సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజనీర్ ప్రైవేట్ లిమిటెట్ వారు సామాజిక బాధ్యతలో భాగంగా శుక్రవారం చేయూతను అందించారు. వసతిగృహాల్లో ఉంటూ విద్యను అందుకుంటున్న విద్యార్థులకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 295 బంక్ బెడ్‌లు, 590 పరుపులు, 4 మొబైల్ టాయిలెట్‌లు 130 ట్రంక్ పెట్టెలు, 42 ఇనుప నిల్వ రాకులను పంపిణీ చేశారు. డిజిటల్ విద్యాభివృద్ధికి 2 కంప్యూటర్‌లను, 3 స్కానర్‌లతో కూడిన ప్రింటర్లు సమకూర్చారు. గ్రంథాలయ అభివృద్ధికి 2 లైబ్రరీ రాకులు, తరగతిగదుల కోసం 3 టేబుల్‌లు, 8 ప్లాస్టిక్ కుర్చీలు, వసతి గృహ అవసరాలకు 50 దోమతెరలు, 15 ఫ్యాన్లు, 2 బీరువాలు, 6 విశాలమైన మ్యాట్లు అందచేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచి జగదీశ్వర్, మిత్ర ఓలిస్టిక్ స్వచ్ఛంద సేవాసంస్థ ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభ ఆధారంగా పాఠాలు బోధించాలి

-మండల విద్యాధికారి పి.విట్టల్



ఉపాధ్యాయులకు సూచిస్తున్న ఎంఈఓ విఠల్

**చిలిపిచెడ్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
విద్యార్థుల ప్రతిభ, సామర్థ్యాలను గుర్తించి వాటికి అనుగుణంగా పాఠాలు బోధించాలని మండల విద్యాధికారి విట్టల్ తెలిపారు. విద్యార్థి కేంద్రిత బోధన విధానాలను అమలుచేస్తే విద్యాప్రమాణాలు మరింత మెరుగు పడతాయని ఆయన అన్నారు. స్థానిక సముదాయ సమావేశ సందర్శన సందర్భంగా మాట్లాడిన ఆయన, ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి నేర్చుకునే స్థాయిని పరిశీలించి తగిన విధంగా బోధనాపద్ధతులను అవలంబించాలని సూచించారు. బలహీన విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ చూపడంతోపాటు ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్, ధనమూర్తి, రిసోర్స్‌పర్సన్‌లు మహేష్‌కుమార్, నవీన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ క్రీడారంగానికి గర్వకారణంగా నిలిచిన సాజిద్

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
హైదరాబాద్‌లో జరుగుతున్న తెలంగాణ 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో బ్యాడ్మింటన్ ఏకల విభాగంలో రేంజ్-1 తరపున పాల్గొన్న ఖేడ్ వాసి అబ్దుల్ సాజిద్ కాంస్యపతకం సాధించి ప్రతిభచాటుకున్నాడు. కఠినమైన పోటీలో ధైర్యంగా ఆడుతూ తన నైపుణ్యాన్ని ప్రదర్శించి ఈ విజయం అందుకున్నాడు. ఈసందర్భంగా జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఐజిపి గజరావ్‌భూపాల్, సాజిద్‌కు పతకం అందజేసి అభినందించారు. సాజిద్ విజయంపై 4వ బెటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. రేంజ్-1 అధికారి శ్రీధర్ రాజా, అధికారి విజయ్ కూడా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అలాగే నారాయణఖేడ్ బ్యాడ్మింటన్ సంఘం బృందం, నారాయణఖేడ్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం సాజిద్ కృషిని స్థానిక క్రీడాభిమానులు ప్రశంసించారు.

## శివంపేట జడ్పిహెచ్‌ఎస్‌లో అవగాహన సదస్సు




సదస్సులో మాట్లాడుతున్న న్యాయవాది అసదుల్లా షరీఫ్

**పుల్‌కల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని శివంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి మండల న్యాయసేవా అధికారసంస్థ అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అసదుల్లా షరీఫ్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు న్యాయంపై అవగాహన కల్పించారు. చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పొంది ఉండాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయవాదులు సార వెంకటేశం, ఎస్.శివప్రసాద్, సాయికృష్ణ, లోకేష్‌లు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, న్యాయసేవాసంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన దృశ్యం

**టేక్మాల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన టేక్మాల్‌లో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి విద్యాబోధన చేసి స్వయంపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారిగా బి.లిఖిత, జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారిగా సుమ, మండల విద్యాధికారిగా మమిత, ఉపాధ్యాయులుగా అశ్విని, తోటివిద్యార్థులకు చక్కటి విద్యాబోధన అందించారు. పర్యవేక్షకుడిగా హాస్టల్ వార్డెన్ యాదయ్య, హాస్టల్ టీచర్స్, మారుతి, నరేందర్, కృష్ణప్రసాద్, రెహనా, సరిత, ఫాతిమా, సంగీత, శారద, సోనీ తదితరులు ఉన్నారు.

## గొంగ్లూర్‌లో వైద్య, రక్తదాన శిబిరాలు

**కంది, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా పుల్‌కల్ మండల పరిధిలోని గొంగ్లూర్‌లో మండల కేంద్రమైన కందిలోని వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరాల్లో భాగంగా శుక్రవారం కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు వైద్య, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. గ్రామంలో ఆరోగ్య అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి, ఉపసర్పంచి, వార్డుసభ్యులు, గ్రామస్థులు, వైద్యసిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.